# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 258, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -16 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



దేశ సంపద పేదల కోసమా..

## సైకిల్ ట్రాక్ కోసమా?..

### సుప్రీం అసహనం

ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బుతో దేశం అంతా సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని పిటిషన్ వేసిన వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం

చలి కాలంలో విపరీతమైన మంచు, వాయుకాలుష్యం వల్ల దేశ రాజధానిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి




భారత్, యూఎస్ ప్రయోజనాలను

## దెబ్బతీసే కుట్ర.. కేంద్రానికి నివేదిక

భారత్ , అమెరికా భద్రతా ప్రయోజనాలను దెబ్బతీసే దురుద్దేశంతో కొన్ని శక్తులు పని చేస్తున్న విషయాన్ని అత్యున్నత స్థాయి అధికారుల విచారణ కమిటీ గుర్తించింది

దర్యాప్తులో తెలిసిన అంశాలతో రూపొందించిన తుది నివేదికను తాజాగా భారత ప్రభుత్వానికి అందజేత




## ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహమే

- అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన రోజునే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్న మోహన్ భగవత్
- దేశ ప్రజలను అవమానించారన్న రాహుల్ గాంధీ
- ఇలాంటి పిచ్చి మాటలు కట్టిపెట్టాలని హితవు

# బాబు మారారు..ఉద్యోగుల టాక్

## 670 కోట్ల రూపాయల బకాయిలు విడుదల

1995 నాటి ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యోగులను పరుగులు పెట్టించారు

మార్పుతో ప్రభుత్వం పనితీరు కూడా మారే అవకాశం ఉంది

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రభుత్వ ఉద్యోగులు సంతోషం వ్యక్తం

చంద్రబాబు వ్యవహార శైలిలోనే వచ్చిన మార్పును వారు గమనిస్తున్నారు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రభుత్వ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బాబు మారారు! అంటూ.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. అయితే.. ఇదేదో.. తమకు కానుకలు ఇచ్చారో.. పెండింగు వేతనాలు, బిల్లులు చెల్లించారనో కాదు. చంద్రబాబు వ్యవహార శైలిలోనే వచ్చిన మార్పును వారు గమనిస్తున్నారు. దీనిని ప్రస్తావిస్తూనే వారు బాబు మారారు.. అంటూకామెంట్లు చేస్తున్నారు. ఇటీవల సంక్రాంతిని పురస్కరించుకుని 670 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ సొమ్ములు ఇవ్వడం సహజంగానే ఉద్యోగులకు ఆనందం కలిగించే విషయం. అయితే.. ఇంతకు మించిన ఆనందంతో ఉద్యోగులు ఉన్నారు. దీనికి కారణం.. పనిభారం తగ్గించే దిశగా ప్రభుత్వం అడుగు లు మిగతా..2లో




### సుప్రీంకోర్టులో ఏపీ సీఎం

## చంద్రబాబుకు ఊరట..

స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టివేసింది

గత ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు

అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది



## నేవీలోకి 2 యుద్ధ నౌకలు, ఒక జలాంతర్గామి

- ముంబైలో భారత నావికాదళ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని
- మూడు నౌకలను జాతికి అంకితం చేసిన మోదీ
- దేశ చరిత్రలో ఇదే ప్రప్రథమమని వెల్లడి.. నేవీ సిబ్బందికి అభినందనలు

ఢిల్లీ: భారత దేశ చరిత్రలో మూడు యుద్ధ నౌకలను ఒకేసారి ప్రారంభించడం ఇదే ప్రప్రథమమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. బుధవారం మహారాష్ట్రలోని మిగతా..2లో

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ట్వీట్..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సాంప్రదాయ డప్పు నృత్యాలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి ఆహ్వానించారు. ఈ సమయంలో ప్రధాని మోదీ.. డప్పు కొడుతున్న వ్యక్తిని ఆప్యాయంగా పలకరించి.. అతని చేతిని పట్టుకుని నుదిటికి తాకారు.. అయితే.. దీనికి సంబంధించిన వీడియో, ఫొటో నెట్టింట వైరల్ అయింది.. ఈ ఫొటోను తెలంగాణ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ షేర్ చేశారు.



సోదరుడు మిట్టపల్లి పోస్ట్ బాధ కలిగిస్తుంది..

హైదరాబాద్: సంక్రాంతి పండగ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. అందరినీ ఒక్కచోట చేర్చే ప్రయత్నం చేసి అందరినీ ఆకట్టుకున్నారు.. ఢిల్లీలోని తన నివాసంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీతోపాటు.. మిగతా..2లో

## నామినేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

### ఫిబ్రవరి 5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు



ఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఫిబ్రవరి 5న జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్..భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి ప్రవేశ్ వర్మ, కాంగ్రెస్ నాయకుడు సందీప్ దీక్షిత్లతో తలపడను న్నారు. బీజేపీ అభ్యర్థి ప్రవేశ్ వర్మ కూడా ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ న్యూఢిల్లీ నుంచి నాలుగోసారి పోటీ చేస్తున్నారు. అంతకుముందు 2013, 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి గెలుపొందారు. న్యూఢిల్లీ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్ట్‌లో తెలిపారు. గత 10 ఏళ్లు ఢిల్లీ ప్రజలు ఇచ్చిన ప్రేమ, ఆశీర్వాదం నాకు పూర్తి అంకితభావంతో, సేవతో పని చేసే శక్తిని, స్ఫూర్తినిచ్చాయని అన్నారు. మిగతా..2లో



## కేటీఆర్ కు షాకిచ్చిన సుప్రీంకోర్టు

- హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోబోమన్న సుప్రీంకోర్టు
- క్వాష్ పిటిషన్ వెనక్కి తీసుకున్న కేటీఆర్
- ఫార్ములా ఈ రేసు కేసులో ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ మాజీ మంత్రి పిటిషన్

హైదరాబాద్: సుప్రీంకోర్టులో తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను సుప్రీం తిరస్కరించింది. బుధవారం ఉదయం కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విచారణ ప్రాథమిక దశలో ఉందని చెబుతూ హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోబోమని వ్యాఖ్యానించింది. మిగతా..2లో




## దేశంతోనూ పోరాటం చేస్తున్నాం

భగ్గుమన్న బీజేపీ నేతలు

రాహుల్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందన్న జేపీ నడ్డా

కాంగ్రెస్‌లో దాపరికం లేదు... చేదు నిజం బయటపడిందని వ్యాఖ్య

రాజ్యాంగంపై ప్రమాణం చేసిన నేత దేశంపై పోరాటం అనడం విడ్డూరమన్న నిర్మలమ్మ

# 26 నుంచి రైతు భరోసా స్కీమ్ అమలు

### రైతు భరోసా.. ప్రభుత్వం సాగు చేయని భూములను ఎలా గుర్తిస్తుందో తెలుసా?

- సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా
- తెలంగాణలో రైతు భరోసా స్కీమ్ అమలు
- ఎకరానికి రూ.12 వేలు ఇస్తాం





హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. పలు అంశాలలో మార్పులు చేర్పులు చేస్తోంది ప్రభుత్వం. ఇప్పుడు తెలంగాణలో రైతు భరోసా స్కీమ్ అమలు కాబోతుంది. ఈనెల 26వ తేదీన ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించగా, అందుకు మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో ఈ పథకం అందించబోమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అయితే రైతు భరోసా పథకం పొందాలంటే భూమి సాగు ఉండాల్సి ఉంటుంది. సాగులో లేని భూములను రైతు భరోసా స్కీమ్ నుంచి పక్కనపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించింది. సాగు యోగ్యత లేని భూములకు రైతు భరోసా స్కీమ్‌లో సాయం అందించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని మార్గదర్శకాల్లో కూడా పేర్కొంది. సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా కింద.. ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సాగు చేసే ఎన్ని ఎకరాలకైనా రైతు భరోసా మిగతా..2లో

సాగు యోగ్యత లేని భూములకు రైతు భరోసా స్కీమ్‌లో సాయం అందించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని మార్గదర్శకాల్లో కూడా పేర్కొంది. సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా కింద.. ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు..

### దేశ సంపద పేదల కోసమా..

# సైకిల్ ట్రాక్ కోసమా?..

## సుప్రీం అసహనం

దిల్లీ: ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బుతో దేశం అంతా సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని పిటిషన్ వేసిన వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖజానా నుంచి వచ్చే డబ్బును పేదలకు ఇళ్లు, ఆరోగ్యం, విద్యా మొదలైన సౌకర్యాలు కల్పించడానికి వినియోగించాలా లేక దేశంలో సైకిల్ ట్రాక్లు వేయడానికి ఉపయోగించాలా అని పిటిషనర్ను ప్రశ్నించింది. అనేక నగరాల్లో పేద ప్రజలు సరైన నివాసాలు లేక మురికి వాడల్లో నివసిస్తున్నారని.. వారికి సరైన ఆరోగ్య, విద్యా సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేసింది. దేశ ప్రజల సమస్యలు వదిలేసి సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన మీ ఆలోచన చాలా గొప్పదని చురకలు అంటించింది. పిటిషనర్ తరపున న్యాయవాది మాట్లాడుతూ ఎంపిక చేసిన నగరాలు, పట్టణాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించే అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్కీమ్‌ను ప్రస్తావించారు. దీని కింద అనేక రాష్ట్రాల్లో సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. చలి కాలంలో విపరీతమైన మంచు, వాయుకాలుష్యం వల్ల దేశ రాజధానిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. సైకిల్ ట్రాక్‌లు నిర్మించడం వల్ల వాటిని కొంత మేరకు నివారించే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిటిషనర్ కోరిన విధంగా ప్రభుత్వాలు చేస్తాయని అనుకోవడం అతడి పగటి కలే అవుతుందని పేర్కొంటూ.. న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

### భారత్, యూఎస్ ప్రయోజనాలను

# దెబ్బతీసే కుట్ర.. కేంద్రానికి నివేదిక

దిల్లీ: భారత్ , అమెరికా భద్రతా ప్రయోజనాలను దెబ్బతీసే దురుద్దేశంతో కొన్ని శక్తులు పని చేస్తున్న విషయాన్ని అత్యున్నత స్థాయి అధికారుల విచారణ కమిటీ గుర్తించింది. దర్యాప్తులో తెలిసిన అంశాలతో రూపొందించిన తుది నివేదికను తాజాగా భారత ప్రభుత్వానికి అందజేసింది. 2023 నవంబరులో ఏర్పాటైన ఈ కమిటీ విచారణకు అవసరమైన కీలక సమాచారాన్ని అమెరికా అధికారులు భారత్తో పంచుకున్నారు. కొన్ని వ్యవస్థీకృత నేర బృందాలు, ఉగ్రవాద సంస్థలు, మాదక ద్రవ్యాల ముఠాలు తదితరులు చేస్తున్న కార్యకలాపాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చున్నారు. ఈ సమాచారం ఆధారంగా భారత్‌లో ఏర్పాటైన విచారణ కమిటీ స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టింది. యూఎస్ అధికారులు ఇచ్చిన లీడ్‌లు తీసుకొని కూపీ లాగింది. భారత్‌లోని పలు విచారణ సంస్థల్లో పని చేస్తున్న అధికారుల నుంచి కూడా విచారణ కమిటీ కీలక సమాచారం రాబట్టింది. పలు కేసులకు సంబంధించిన దస్త్రాలను నిశితంగా పరిశీలించింది. ఈ క్రమంలో యూఎస్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించారు. భారత్, అమెరికా అధికారులు పలు మార్లు ఇరు దేశాల్లో పర్యటించి తెలిసిన సమాచారాన్ని పంచుకున్నారు. సుదీర్ఘ విచారణ అనంతరం అత్యున్నత స్థాయి అధికారుల విచారణ కమిటీ తమ నివేదికను భారత ప్రభుత్వానికి అందజేసింది. దేశ ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కుట్ర పన్నిన ఓ వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించింది. విచారణ చేపడుతున్న క్రమంలో ఆ వ్యక్తి నేర సంబంధాలు, పూర్వాపరాలు బయటపడ్డాయని వెల్లడించింది. కావున వీలైనంత త్వరగా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరింది. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని చెప్పింది. ప్రభుత్వ పరంగా కొన్ని విధానాలను మెరుగు పరచుకోవాల్సి ఉందని విచారణ కమిటీ సిఫారసు చేసింది. కొన్ని మార్పులు చేస్తే ఇలాంటి నేరాలపై భారత ప్రతిస్పందన సామర్థ్యం బలోపేతమవుతుందని వ్యాఖ్యానించింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూపై హత్యకు అమెరికాలో కుట్ర జరిగింది. ఈ కేసులో అమెరికా అధికారులు నిఖిల్ గుప్తా అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి అతడిని చెక్ రిపబ్లిక్‌లో అరెస్టు చేశారు. అప్పటికే పన్నూపై భారత్‌లో ఉగ్రవాదిగా నేరాభియోగాలు నమోదయ్యాయి. దీంతో హత్యకు జరిగిన కుట్రను అమెరికా భారత్‌తో ప్రస్తావించి ఆందోళనను వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో 2023లో విచారణ ఏర్పాటైంది. ఈ కేసులో భారత్‌కు చెందిన మాజీ ఇంటెలిజెన్స్ అధికారి 'సిసి-1' ప్రమేయం ఉందని గుర్తించిన విచారణ కమిటీ అతడిపై చర్యలు తీసుకోవాలని తాజాగా సూచించింది.

### సుప్రీంకోర్టులో ఏపీ సీఎం

# చంద్రబాబుకు ఊరట..

అమరావతి: సుప్రీం కోర్టులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం కొట్టి వేసింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి కోర్టుకు వెల్లడించారు. ఛార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు జస్టిస్ బేలా త్రివేది . గత ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. 2023 నవంబరులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఇంటర్ లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేసిన స్వర్ణాంధ్ర పత్రిక విలేకరి బాల గంగాధర్ తిలక్‌పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరెవరు..? మీకేం సంబంధం..? పిల్ దాఖలు చేయడానికి ఉన్న అర్హత ఏంటి..? అని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి ఎందుకు ఉంటారని ధర్మాసనం నిలదీసింది. సంబంధం లేని బెయిల్ వ్యవహారాల్లో పిటిషన్ ఎలా వేస్తారని జస్టిస్ బేలా త్రివేది ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహమే

ఢిల్లీ: ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందంటూ మోహన్ భగవత్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై విపక్షాలు భగ్గుమన్నాయి. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం గురించి మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకు వస్తాయని చెప్పారు. దేశంలో మన రాజ్యాంగ సిద్ధాంతం, ఆరెస్సెస్ భావజాలం మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. 1947లో మనకు స్వాతంత్ర్యం రాలేదని చెప్పి దేశ ప్రజలను మోహన్ భగవత్ అవమానించారని దుయ్యబట్టారు. బ్రిటీష్ వారిపై పోరాడిన మన యోధులను కించపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడటాన్ని ఆపాలని అన్నారు.

## నేవీలోకి 2 యుద్ధ నౌకలు, ఒక జలాంతర్గామి

ఢిల్లీ: భారత దేశ చరిత్రలో మూడు యుద్ధ నౌకలను ఒకేసారి ప్రారంభించడం ఇదే ప్రప్రథమమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. బుధవారం మహారాష్ట్రలోని ముంబై డాక్ యార్డ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన రెండు యుద్ధ నౌకలు, ఫ్రాన్స్ సహకారంతో అభివృద్ధి చేసిన జలాంతర్గామిని మోదీ ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక విధ్వంసక నౌకలలో ఒకటిగా ఐఎన్ఎస్ సూరత్ నిలవనుందని ఆయన పేర్కొన్నారు. పీ 17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక ఐఎన్ఎస్ నీలగిరిని, పీ75 కింద రూపొందించిన జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్ షీర్ లను మోదీ ప్రారంభించారు. వీటి రాకతో భారత నావికాదళం మరింత బలపడిందని చెప్పారు. యుద్ధ నౌకల అభివృద్ధిలో 75 శాతం స్వదేశీ పరిజ్ఞానం ఉందని చెప్పారు. జలాంతర్గామిని ఫ్రాన్స్ కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో అభివృద్ధి చేశామని ప్రధాని వివరించారు. ఈ మూడింటినీ భారత దేశంలోనే తయారుచేశామన్నారు. ప్రపంచంలో బలమైన శక్తిగా భారత్ మారబోతోందని, సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ లక్ష్యంగా పనిచేస్తున్నామని మోదీ చెప్పారు. ఈ సందర్భంగా నేవీ సిబ్బందికి ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# దేశంతోనూ పోరాటం చేస్తున్నాం



ఢిల్లీ: ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు... దేశంతోనూ కాంగ్రెస్ పోరాటం చేస్తోందని లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు భగ్గుమన్నారు. ప్రతిపక్షం... దేశంపై కూడా పోరాటం చేస్తోందని రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరమని, ఆయన వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు రూపం బట్టబయలు అయిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు. ఇక దాపరికం లేదని, కాంగ్రెస్ చేదు నిజం బయటపడిందన్నారు. ఇది దేశానికి తెలిసిన విషయమే అయినప్పటికీ రాహుల్ గాంధీ ఈ విషయాన్ని చెప్పడం అభినందనీయమన్నారు. రాహుల్ గాంధీకి, ఆయన చుట్టూ ఉన్న వారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దేశం పరువు తీయాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారన్నారు. పదేపదే ఆయన చేస్తున్న పనులు ఇదే విషయాన్ని నిరూపిస్తున్నాయన్నారు. దేశాన్ని ముక్కలు చేసి విభజించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఎంతో చేసిందని, ఇప్పుడు అదే విషయం చెప్పారన్నారు. దేశంపై ప్రతిపక్షం పోరాడుతోందని చెబుతోన్న రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని ఎందుకు తిరుగుతున్నారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రతిపక్ష నేత దేశంతో పోరాడుతున్నామని చెప్పడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# 26 నుంచి రైతు భరోసా స్కీమ్ అమలు

మొదటి పేజి తరువాయి

సాగు చేసే ఎన్ని ఎకరాలకైనా రైతు భరోసా ఇస్తామని తెలిపారు. అయితే సాగు చేయని భూముల వివరాలను గ్రామ సభల్లో ప్రదర్శించాలని కలెక్టర్లను ఆదేశించింది.

సాగు చేయని వాటిని ఎలా గుర్తిస్తారు..?

రైతు భరోసా పథకం కింద సాగు చేసే ప్రతి భూములకు ప్రభుత్వం ఎకరాకు రూ.12 సాయం అందించనుంది.

వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, అంటే రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసా వర్తించదని గుర్తించుకోండి. వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలకు సంబంధించి.. రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారాన్ని సేకరించి గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరిస్తారు. సాగు యోగ్యత లేని భూములను గుర్తించేందుకు ఫీల్డ్ వెరిఫికేషన్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరిస్తారు. ఈ బృందంలో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్ అధికారులు ఇందులో ఉంటారు. సాగు చేయని భూములను గుర్తిస్తారు. పంచాయతీ కార్యదర్శి, ఏవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫీల్డ్ వెరిఫికేషన్ బృందం లీడర్స్ గా ఉంటారు. ఈ బృందంలో రెవెన్యూ విలేజ్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆర్ఏ, ఏఈవోలు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలోని డీఏవోలు, ఎంపీడీవోలు తదితర ఉన్నతాధికారులు ఈ బృందాలను పర్యవేక్షిస్తాయి. ఈ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నాన్ అగ్రికల్చర్(వ్యవసాయేతర) భూములను గుర్తిస్తారు. సర్వే నెంబర్ల ఆధారంగా వివరాలు సేకరిస్తారు. ఆర్వోఆర్, పట్టాదారు



పాస్?పుస్తకాల జాబితాను పరిశీలిస్తారు. భూ భారతి పోర్టల్ నుంచి జాబితా, విలేజ్? మ్యాప్, శాటిలైట్ మ్యాప్?ల ఆధారంగా పరిశీలిస్తారు. అన్నింటిని బేరీజు వేసి వ్యవసాయ యోగ్యంకాని భూముల జాబితాను రూపొందిస్తారు. అధికారులు రూపొందించే జాబితాలు తప్పనిసరిగా గ్రామ సభల ముందు పెడుతారు. ఇందులో ఆయా భూముల వివరాలను ప్రదర్శిస్తారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే కూడా పరిశీలిస్తారు. ఈ మొత్తం వివరాల సేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రామ సభ ఆమోదముద్ర వేస్తుంది. గ్రామాల వారీగా జాబితాలను గుర్తించి.. వ్యవసాయ యోగ్యంకాని భూముల పట్టికను ఫైనల్ చేస్తారు. ఈ భూములకు రైతు భరోసా అందించరని గుర్తించుకోండి. ఈ క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ జనవరి 16 నుంచి ప్రారంభం కానుంది. జవరి 25లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి జనవరి 26 నుంచి రైతు భరోసా స్కీమ్ ను ప్రభుత్వం ప్రారంభించనుంది.

# సోదరుడు మిట్టపల్లి పోస్ట్ బాధ కలిగిస్తుంది..



ఈ వేడుకల్లో ప్రధాని మోదీతోపాటు.. మెగాస్టార్ చిరంజీవి, కేంద్ర మంత్రులు, బిజెపి అగ్రనేతలు, తెలుగు రాష్ట్రాల ఎంపీలతో పాటు ఢిల్లీలో ఉండే తెలుగు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు నృత్యాలు, భోగిమంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, పతంగుల హంగులు.. సంప్రదాయక వంటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.. ఇలా సంక్రాంతి పర్వదినాన.. ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిలా ఆతిథ్య ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సాంప్రదాయ డప్పు నృత్యాలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి ఆహ్వానించారు. ఈ సమయంలో ప్రధాని మోదీ.. డప్పు కొడుతున్న వ్యక్తిని ఆప్యాయంగా పలకరించి.. అతని చేతిని పట్టుకుని నుదిటికి తాకారు.. అయితే.. దీనికి సంబంధించిన వీడియో, ఫొటో నెట్టింట వైరల్ అయింది.. ఈ ఫొటోను తెలంగాణ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ షేర్ చేసి.. ఇది ఎంత అద్భుతమైన దృశ్యం అంటూ పేర్కొన్నారు.. తమను అంటరాని వారిగా భావించే వారని.. ఎప్పుడైనా నాయకులు వారిని మనుషులుగా భావించారా? అంటూ రాసుకొచ్చారు.. ఈ దృశ్యం తన హృదయాన్ని కదిలించిందని.. 'మోదీ గారు.. దయచేసి తెలంగాణకు రండి. మా గుండెలను డప్పు చేసి కొడతాం'.. అంటూ రాసుకొచ్చారు.. అయితే.. మిట్టపల్లి సురేందర్ చేసిన పోస్ట్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.. మిట్టపల్లి సురేందర్ పోస్ట్ ను ఫొటోగా మార్చి మళ్లీ ట్వీట్ చేసిన కిషన్ రెడ్డి.. సోదరుడు మిట్టపల్లి సురేందర్ పోస్ట్ బాధ కలిగిస్తుందన్నారు.. కొద్దిమంది రాజకీయ నేతల కపటత్వాన్ని బయటపడుతూనే మోదీ లక్షణాన్ని ఈ పోస్ట్ నిర్వచించిందంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాసుకొచ్చారు. ఇది మోదీ వ్యక్తిత్వాన్ని చూపిస్తుందని.. ఎంత ఎదిగినా అందరితో సమానమనే భావనను చూపిస్తుందంటూ కిషన్ రెడ్డి వివరించారు.

# బాబు మారారు..ఉద్యోగుల టాక్

మొదటి పేజి తరువాయి



దీనికి కారణం.. పనిభారం తగ్గించే దిశగా ప్రభుత్వం అడుగు లు వేస్తోంది. నిజానికి చంద్రబాబు హయాం అంటేనే.. పనిగంటల్లో నిక్కచ్చిగా ఉంటారని.. పనితీరు కరెక్ట్ గా ఉండాలని ఒత్తిడి చేస్తారనే పేరుంది. 1995 నాటి ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యోగులను పరుగులు పెట్టించారు. ఈ క్రమంలోనే ఉద్యోగులకు-చంద్రబాబుకు మధ్య గ్యాప్ పెరిగింది. ఈ గ్యాప్ ఏళ్ల తరబడి అలానే ఉండిపోయింది. తాజాగా దీనిని తగ్గించుకునేందుకు చంద్రబాబు ప్రయ త్నిస్తున్నారు. దీనిలో భాగంగానే ఆయన ఉద్యోగ సంఘాల డిమాండ్లను పనరిష్కరించేందుకు ప్రయత్ని స్తున్నారు. ఇదేసమయంలో సెలవుల విషయంలో లిబరల్‌గా ఉంటున్నారు. తాజాగా కనుమకు సెలవు లేదు. కానీ, ఉద్యోగ సంఘాలు విన్నవించడంతో రాత్రికి రాత్రి సెలవు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకు న్నారు. ఇదే సమయంలో బదిలీల విషయంలోనూ పనితీరును ప్రామాణికంగా తీసుకుని.. మరింత వెసులుబాటు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిఇక్కడ పనిచేస్తున్నవారికి వారంలో ఐదు రోజుల పనివిధానాన్ని కూడా.. ఇటీవ ల మరోసారి రెన్యువల్ చేశారు. ఈ పరిణామాలుఉద్యోగుల్లో చంద్రబాబుకు పాజిటివిటీని పెంచుతున్నా యి. ఇక, పనితీరు విషయంలోనూ చంద్రబాబు తన పంథాను మార్చుకున్నారు. ఎన్ని గంటలు పనిచేశా రన్నది కాదు.. ఎంత ప్రొడక్టివిటీగా పనిచేశారన్నది చూస్తున్నారు. సాయంత్రం 6 తర్వాత కార్యాలయాల్లో ఉండొద్దన్న ఆదేశాలను కూడా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యోగులు.. బాబు మారారు అంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ తరహా మార్పుతో ప్రభుత్వం పనితీరు కూడా మారే అవకాశం ఉందని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ ప్రజలు ఈసారి కూడా పనిచేసే వారినే ఎంచుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశ రాజధానిలోని 70 అసెంబ్లీ స్థానాల్లో న్యూ ఢిల్లీ సీటు అత్యంత ముఖ్యమైన స్థానాల్లో ఒకటిగా పరిగణించబడుతుంది. 1993లో కీర్తి ఆజాద్ న్యూఢిల్లీ నుంచి బీజేపీ టికెట్‌పై గెలుపొందారు. ఆజాద్ ఇప్పుడు టిఎంసి ఎంపీ. షీలా దీక్షిత్ 1998, 2003, 2008లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. కేజ్రీవాల్ 2013లో షీలా దీక్షిత్‌పై 25 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. 2015లో బీజేపీ అభ్యర్థి నూపుర్ శర్మపై 31,000 ఓట్ల తేడాతో ఆయన మరోమారు విజయం సాధించారు. 2020 ఎన్నికల్లో కేజ్రీవాల్ 21,000 కంటే ఎక్కువ ఓట్ల తేడాతో బీజేపీకి చెందిన సునీల్ యాదవ్‌ను ఓడించి ఢిల్లీ అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ స్థానంలో 2020 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ సభర్వాల్‌కు కేవలం 3,220 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇదిలావుంటే.. వచ్చే ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అదే రోజున ఫలితాలు కూడా వెలువడుతాయి.

# కేటీఆర్ కు షాకిచ్చిన సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి



ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను సుప్రీం తిరస్కరించింది. బుధవారం ఉదయం కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విచారణ ప్రాథమిక దశలో ఉందని చెబుతూ హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోబోమని వ్యాఖ్యానించింది. అయినప్పటికీ మీకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి కదా? అంటూ కేటీఆర్ తరపు న్యాయవాదికి గుర్తుచేసింది. దీంతో క్వాష్ పిటిషన్ ను వెనక్కి తీసుకోవడానికి అనుమతించాలని కేటీఆర్ న్యాయవాది కోరగా.. సుప్రీం ధర్మాసనం అంగీకరించింది. దీంతో కేటీఆర్ తన పిటిషన్ ను ఉపసంహరించుకున్నారు. ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగిందని కేటీఆర్ పై సీబీఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును కొట్టి వేయాలంటూ కేటీఆర్ తొలుత హైకోర్టును ఆశ్రయించారు. అయితే, కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో కేటీఆర్ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. బుధవారం విచారించిన సుప్రీం ధర్మాసనం ఆయన పిటిషన్ ను తిరస్కరించింది.

# కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై కాంగ్రెస్ నేతల అబద్ధపు ప్రచారం..

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు, గుంపు మీడియా విష ప్రచారం చేస్తుందంటూ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై జరిగిన విచారణపై కాంగ్రెస్ నేతలు, కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు ప్రసారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. క్వాష్ పిటిషన్‌పై ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. సుప్రీం సూచన మేరకు వెంటనే కేటీఆర్ లీగల్ టీమ్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకుంది. అక్రమ కేసులను న్యాయబద్ధంగానే ఎదుర్కొంటామని కేటీఆర్ చెప్పారు. అందులో భాగంగానే సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. క్వాష్ పిటిషన్ వేసే నాటికి ఎఫ్ఐఆర్ దశలోనే ఫార్ములా ఈ కార్ కేసు ఉంది. సుప్రీంలో విచారణకు ముందే ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించారు. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ఫార్ములా ఈ రేస్ కేసు విషయాలను న్యాయస్థానం దృష్టికి కేటీఆర్ లీగల్ టీమ్ తీసుకెళ్లారు. సుప్రీంకోర్టు సూచన మేరకు కేటీఆర్ లాయర్లు పిటిషన్‌ను విత్ డ్రా చేసుకున్నారు. దీనిపై కాంగ్రెస్ నేతలు, గుంపు మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. కేటీఆర్‌కు ఎదురుదెబ్బ అంటూ దిక్కుమాలిన వ్యాఖ్యానాలు చేస్తోంది. నేషనల్ హెరాల్డ్ కేసులో తమ అప్పీల్‌ను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వెనక్కి తీసుకున్నారు. సోనియా, రాహుల్‌కు కూడా ఎదురుదెబ్బ తగిలినట్టేనా..? చరిత్రను కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ నేతలు సూచించారు.

కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కాలేదు : అడ్వకేట్ మోహిత్ రావు

కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కాలేదు అని కేటీఆర్ అడ్వకేట్ మోహిత్ రావు స్పష్టం చేశారు. మా లీగల్ ఒపీనియర్ ప్రకారం కేసు విత్ డ్రా చేసుకున్నాం. ఈ కేసుకు సంబంధించి ఏ కోర్టులోనైనా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నవి ప్రొసీజర్‌లోని ఇరెగ్యులారిటీకి సంబంధించిన అంశాలు. ఫార్ములా ఈ కార్ కేసు విషయమైన సుప్రీంకోర్టులో కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లే ధర్మాసనం విచారణ జరిపింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై ఆర్యమా సుందరం, సిద్ధార్థ దవేలు వాదనలు వినిపించారు. ఈ కేసులో సెక్షన్ 13.1ఏ సీపీ యాక్ట్ వర్తించదని వాదనలు వినిపించాం అని మోహిత్ రావు పేర్కొన్నారు.



**క్వాష్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు : న్యాయవాది సోమ భరత్**

ప్రపంచం మొత్తంలో 9 నగరాల్లోనే ఫార్ములా ఈ రేసు జరుగుతోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌కు ఫార్ములా ఈ రేసును రప్పించి.. కేటీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హైదరాబాద్ ప్రతిష్ట పెంచేందుకే ఫార్ములా ఈ రేసు నిర్వహించారు. రాజకీయ కక్షతోనే కేటీఆర్‌పై బూటకపు కేసు పెట్టారు. కేటీఆర్ ఎప్పుడూ విచారణను వ్యతిరేకించలేదు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని కేటీఆర్ ఎప్పుడూ చెబుతుంటారు. ఫార్ములా కేసులో క్రిమినల్ ఆధారాలు లేవని కోర్టు నమ్మింది. క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకోవడం వేరు.. కొట్టివేయడం వేరు. అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. సోనియా, రాహుల్‌లో నేషనల్ హెరాల్డ్ కేసు అప్పీల్‌ను విత్ డ్రా చేసుకున్న సందర్భం ఉంది. సుప్రీంకోర్టు చెప్పినందుకే కేటీఆర్ క్వాష్ పిటిషన్ విత్ డ్రా చేసుకున్నారు. మీడియా అనేది ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి. విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేటీఆర్ చెప్పారని న్యాయవాది సోమ భరత్ తెలిపారు.

## ప్రమాదాల నివారణ ప్రజల సామాజిక బాధ్యత....

### మానవత్వం చాటి ప్రాణాలు కాపాడండి

### ఫోటోలు వీడియోలు తీస్తూ కాలక్షేపం చెయ్యొద్దు



రేపల్లె (జనం రిపోర్టర్ ):రోడ్డు ప్రమాదాల నివారణను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతలా స్వీకరించి, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని పట్టణ సీఐ మల్లికార్జున రావు సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంత గ్రామాలకు తరలివచ్చిన ప్రజానీకం తిరిగి ప్రయాణంలో తగు జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని కోరారు. బైక్ మీద వెళ్ళేవారు హెల్మెట్, కారులో ఉన్నవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు పోలీసులు ఎన్నో భద్రతా చర్యలు అమలు చేస్తున్న, యువత స్పందించటం లేదన్నారు. అవగాహన లేని ఒత్తిడితో కూడిన డ్రైవింగ్, మితిమీరిన వేగం వ్యక్తుల ప్రాణాలమీదకు తెస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువగా 18 నుంచి 35 ఏళ్ల వయసులోపు వారు కావటం బాధాకరం అన్నారు. పోలీసులు ఎన్నిసార్లు కౌన్సిలింగ్ చేసినా, ఎన్ని జరిమానాలు విధించినా ప్రజల్లో మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ నెమ్మదిగా, బాధ్యతాయుతంగా వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించి బాధితులకు నష్టపరిహారం చెల్లించినా మరణించిన కుటుంబ సభ్యుల లోటు పూడ్చలేనిదన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. వేగంకన్నా ప్రాణం ముఖ్యమని గుర్తించాలని కోరారు. కొందరు మద్యం త్రాగి డ్రైవింగ్ చేస్తుంటే, మరికొందరు డ్రైవింగ్లో సెల్ఫోన్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని, మరికొందరు గమ్యానికి త్వరగా చేరాలనే ఒత్తిడితో డ్రైవింగ్ చేస్తూ మృత్యువాత పడుతున్నారని చెప్పారు. ప్రమాదాలలో గాయపడిన వారి పట్ల ప్రజలు ప్రవర్తిస్తున్న తీరు విచారకరంగా ఉందని పట్టణ సిఐ మల్లికార్జున రావు అన్నారు. ప్రజలు మానవత్వం మరచి గుర్తింపు పొంది ఫోటోలు, వీడియోలు తీస్తూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఉంటే తక్షణమే సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించి, వైద్య సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారిని మన సొంత కుటుంబ సభ్యులు గా భావించి తక్షణ వైద్య సాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాల నివారణ వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలని కోరారు.

## ఘనంగా రాజవొమ్మంగి మండల తెదేపా పార్టీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



రాజవొమ్మంగి, జనవరి 15 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు,సోషల్ మీడియా మరియు వ్యక్తిగతంగా పలువురు అయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక తెదేపా కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, మండలంలో పార్టీ గెలుపునకు కృషి చేస్తూ,పార్టీ ఉన్నత వర్గాల వద్ద మంచి గుర్తింపు పొంది మండలంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో దంతులూరి శివాజీ రాజు,జెట్టి మధు శేఖర్,రమేష్ వర్మ,ప్రవీణ్,అప్పారావు,శ్రీనివాస్ చెక్కా లోవరాజు,గోపి,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

## గ్రానైట్ వేస్టు ముక్కల రోడ్డుపై... వాహనాల సర్కస్



రేపల్లె(జనం రిపోర్టర్ ):కూటమి ప్రభుత్వం సంక్రాంతికి గుంతలు లేని నూతన రహదారులు నిర్మిస్తాం అని చెప్పారు. మిషన్ పాత్ హొల్ ఫ్రీ పేరిట రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించింది. ఇసుకుపల్లి... నిజాంపట్నం నూతన రహదారి నిర్మాణానికి రూ.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. గత రెండు నెలల క్రితం నూతన రహదారి నిర్మాణానికి ఆర్భాటంగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వచించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు రోడ్డు పనులు ప్రారంభించ లేదు. సదరు రోడ్డు పై ప్రయాణం చెయ్యాలంటే.. ప్రాణం మీద కొస్తుంది. వాహనమెక్కితే నడుములు కదులుతున్నాయి. రోడ్డుపై ఉన్న గుంతలకి గుండెలదురుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో రోడ్డు నిర్మాణ పనులు చేసేందుకు కాంట్రాక్టు తీసుకున్న గుత్తేదారుడు నెలలు గడుస్తున్న పట్టించుకోలేదు. తాత్కాలికంగా గుంతలు పూడ్చేందుకు సదరు గుత్తేదారుడు గ్రానైట్ వేస్ట్ ముక్కలు తీసుకువచ్చి గుతలపై పోయటంతో వాహనాలు జారిపోయి ప్రయాణీకులు పడిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జనసేన పార్టీకి చెందిన వ్యక్తి వాహనం జారి పడిపోవడంతో తలకు బలమైన గాయాలు తగిలాయి. ఈ నేపథ్యంలో రోడ్లపై గుంతలు పూడ్చేందుకు గ్రానైట్ వేస్ట్ ముక్కులను తీసుకువచ్చి పోయటమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి గమనించిన ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుపై గుంతల్లో వేసిన గ్రానైట్ వేస్ట్ ముక్కులను తొలగించే దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు అయితే చేశారు కానీ క్షేత్రస్థాయిలో రోడ్లపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. నియోజకవర్గంలో ఉన్న ఏ రహదారి పూర్తి మరమ్మత్తులకు నోచుకోలేదు. నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో రోడ్లు గుంతల మయం కావటంతో తీరప్రాంత ప్రజలు గంటలు తరబడి ప్రయాణించాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ప్రత్యేకతను రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## గురుదక్షిణ స్వచ్చంద సంస్థ లో మంచాల శివశ్రీల పుట్టినరోజు వేడుకలు








వరంగల్:(జనం రిపోర్టర్ ):సంక్రాతి,కనుమని పురస్కరించుకొని మంచాల రోజరాణి పవన్ కుమార్ దంపతులు శివచరణ్ గురుదక్షిణ సంస్థ నిత్యాన్నదానం లో గత మూడు సంవత్సరాలుగా అనేకమంది అవసరర్థులకు మహోన్నత అన్నప్రసాద వితరణ నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుంది.ఈ సందర్భంగా దాతలు తమకు ఎంతో తృప్తిగా ఉందని తెలియచేయగా ఈ అన్నదానంలో పాలు పొందిన వృద్దులు కడు పేదలు మానసిక వికలాంగులు అందులు సంస్థ నిర్వాహకులు శివశ్రీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో దాతలు ముందుకొచ్చి సహాయం అందచేస్తే మరింత మందికి ఆహారం అందచేయగలని నిర్వాహకులు ధనలక్ష్మి శ్రీనివాస్ కోరడమైనది. దాతలు ఈ నెంబర్లను సంప్రదించ గలరు.7382873955, 9391343822

# సంప్రదాయం ముసుగులో జూదక్రీడలు పోలీసుల ఆదేశాలు బేఖాతరు

### బరితెగించి... కత్తి కట్టి......జోరుగా జూదక్రీడలు

### ముఖ్యనేతల అనుచరులే నిర్వాహకులు



రేపల్లె (జనం రిపోర్టర్ ):నియోజక వర్గంలోని తీర ప్రాంత గ్రామాలు జూద క్రీడలకు అడ్డాగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారపార్టీకి చెందిన ముఖ్యనేతల అనుచరులు జూద క్రీడలకు తెరతీశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రేపల్లె నియోజకవర్గంలోని చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం కోడి పందేలకు వేదికలయ్యాయి. ఒకప్పుడు గోదావరి జిల్లా లకు మాత్రమే పరిమితం అయిన జూద క్రీడలు నేడు పల్లెపల్లెకు వ్యాపించాయి. కోడి పందెల బరుల వద్ద నిర్వాహకులు ప్రత్యేకంగా మూడు ముక్కలాట, మద్యం, లాటరీలు, గుండాట, కోత ముక్క, బ్రాక్కెట్టు వంటి జూదక్రీడలు ఏర్పాటు చేశారు. సంప్రదాయం ముసుగులో రాజకీయ పార్టీ లకు చెందిన నాయకులు కోడి పందేలు జూదక్రీడలు నిర్వహించేందుకు అధికారపార్టీ ముఖ్య నేతల అనుచరులు బహిరంగంగానే బరులను సిద్ధం చేశారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు ఎన్ని ఆంక్షలు విధించినా బరితెగించిన నేతలు, పందెం రాయుళ్ళు బరులను సిద్ధంచేసి జూదక్రీడలు ఆడించారు. బరులవద్ద ప్రత్యేక వీఐపీ గ్యాలరీలతో పాటు, రూ.50 వేల నుండి లక్షల వరకు పందేలు నిర్వహించేందుకు ఒక బరి, రూ.50 వేల లోపు పందెలు వేసేవారికి ప్రత్యేక బరులను ఏర్పాటు చేశారు. కోడి పందెల బరుల వద్ద మూడుముక్కలాట మద్యం లాటరీలు, గుండాట, కోత ముక్క, బ్రాక్కెట్టు వంటి జూదాలు జరిపేందుకు జూదరాయుళ్ళ వద్ద నుండి పెద్ద ఎత్తున అడ్వాన్సులు కూడా నిర్వాహకులు తీసుకున్నారు. సుమారు రూ.40లక్షల నుంచి రూ.80లక్షలకు కాంట్రాక్టు అప్పగించారని తెలుస్తోంది. బరుల వద్ద ఏర్పాటు చేసే టూ వీలర్, కార్ పార్కింగ్లకు, రూ.6 లక్షల రూపాయలకు లీజుకిచ్చారు. బరుల వద్ద మద్యం అమ్ముకునేందుకు వేలం పెట్టి రూ.5లక్షలకు పైగా నే పాట నిర్వహించారు. బిర్యాని పాయింట్ ఏర్పాటునకు లక్ష రూపాయలు, శీతల పానీయాలు, గుట్కా, ఖైనీ, సిగ రెట్లు అమ్ముకొనేందుకు లక్ష రూపాయలు నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. కోడి పందెం బరులు కూడా రూ.10వేలు, రూ.20వేలు, రూ.50వేలు, రూ.లక్ష, రూ.2లక్షలు తదితర కేటగిరీలుగా ఏర్పాటు చేసి పందాలు నిర్వచించారు.ఏది ఏమైనా నియోజకవర్గంలో జూదక్రీడలు పోలీస్ వర్సెస్ పొలిటికల్గా మారాయి. ఇవికాక ప్రతి గ్రామంలోనూ చిన్న, చిన్న పందెలు జరిగాయి. మరో ప్రక్క కోడి పందెలు, జూద క్రీడలకు అనుమతులు లేవని పోలీసులు ప్రచారం చేసినా...నాయకుల అనుచరులు మాత్రం వెనుకకు తగ్గేది లేదంటూ బరులను ఏర్పాటు చేసి కత్తి కట్టి కోడిపందాలు నిర్వహించారు. సంప్రదాయం పేరుతో.. పోలీస్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ జూద క్రీడలు యదేచ్ఛగా నిర్వహించారు. అధికారిక పార్టీ కోడి పందెల బరుల నిర్వాహణకు అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా బరుల్లో కేటగిరీకి సంబంధించిన వారు పందాలు కాసుకునే విధంగా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. పోలీసులు మాత్రం గ్రామీణ ప్రాంతాలలో ఒకరిద్దరూ కోడి పందాలు వేసిన వారిని పట్టుకొచ్చి వో కేసులు నమోదు చేస్తూ తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కోడి పందాలు తిలకిచేదుకు అది కార పార్టీ నాయకులు బరులవద్ద ఏఆర్పాటు చేసిన వేదికపై కూర్చొని తిలకించారు. అధికార పార్టీ నాయకులు వేదిక పై వుండటంతో పోలీసులు అటువై పు చూడలేదు.



## బ్లడ్ డోనర్స్ కి ఇన్సూరెన్స్ సదుపాయం



రేపల్లె (జనం రిపోర్టర్ ): రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణలో రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో గత 16 సంవత్సరముల నుండి రేపల్లె ప్రాంత ప్రజలకు రక్తం సరఫరా ప్రభుత్వ అవసరాలను తీరుస్తూ , అత్యున్నత ప్రమాణాలతో , ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా బ్లడ్ బ్యాంక్ నిర్వహించబడుతున్నది. ఇందులో హోల్ బ్లడ్ లైసెన్స్ ఉన్నది. అలాగే బ్లడ్ కాంపోనెంట్స్ స్టోరేజ్ పాయింట్ పర్మిషన్ ఉంది. రేపల్లె, బాపట్ల పరిధిలో అనేక వేలమంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతల సేవలను గుర్తించి గౌరవ మంత్రివర్యులు శ్రీ అనగానే సత్యప్రసాద్ గారి ఆదేశానుసారం ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి బ్లడ్ డోనర్స్ కి యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సదుపాయం ఒక్కొక్కరికి కలుగజేయబడుతుంది. అదేవిధంగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి బ్లడ్ కాంపోనెంట్స్ అయినా ఆర్ బి సి ప్యాకెడ్ సెల్స్ అన్ని గ్రూపులవి అందుబాటులో ఉంచబడును. ఇందుకోసం ఏపీ స్టేట్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, విజయవాడ వారిచే ఒప్పందం కుదిరినది. రక్త దాతలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము.

## ముగ్గురు కోడి పందెం రాయుళ్లు అరెస్టు



రేపల్లె (జనం రిపోర్టర్ ):కోడి పందాలు, జూదము, అరికట్టుటలో భాగముగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి అదేశముల మేరకు రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు సూచనల ప్రకారము ది.15.01.2025 వ తేదీన రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ మల్లిఖార్జునరావు గారికి రాబడిన సమాచారము మేరకు ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది రేపల్లె మండలంలోని పేటేరు గ్రామ శివారు లో కోడి పందేములు వేస్తున్న ముగ్గురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోడి పుంజులు 1100/- రుపాయలు స్వాధీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసి గౌరవ కోర్ట్ లో హాజరు పరచనున్నట్లు తెలియపరచినారు...

## కులం వద్దు మతం వద్దు ఐక్యత కొరకు ఆటలు: డి వై ఎఫ్ ఐ: ఎస్ఎఫ్ఐ



(వనపర్తి ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో డి వై ఎఫ్ ఐ - ఎస్ ఎఫ్ ఐ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఆటలు ప్రారంభ సూచకంగా డివైఎఫ్ఐ జెండాను చంటి ఆవిష్కరించారు.అనంతరం సాయంత్రం బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. కబడ్డీ ప్రథమ బహుమతి గ్రౌండ్ టీంకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ రెండవ బహుమతి భగత్ సింగ్ నగర్ కు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్ అంపైర్లకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవ బహుమతులు అందజేశారు. వాలీబాల్ మొదటి బహుమతి



గ్రౌండ్ టీం కు మండల నాయకులు ప్రతుష్ రెండవ బహుమతి భగత్ సింగ్ నగర్ కు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అవినాష్ వాలంటీర్లకు జేవీవీ జిల్లా నాయకులు రవికుమార్ ఎస్ఎఫ్ఐ మండలనాయకులు రమేష్ డివైఎఫ్ఐ మండలనాయకులు చంటి బహుమతులు అందజేశారు. గత 26 సంవత్సరాలుగా అమరచింతలో కులం వద్దు మతం వద్దు ఐక్యత కొరకు ఆటలు అనే నినాదంతో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ క్రీడలు నిర్వహించినట్లు వారు తెలిపారు.

## జిల్లావ్యాప్తంగా అంబరాన్నింటిన సంక్రాంతి సంబరాలు

వనపర్తి ప్రతినిధి, (నర్వ),(జనం రిపోర్టర్ ):సంబరాల సంక్రాంతితో పల్లెల్లో సందడి నెలకొంది. రంగురంగుల ముగ్గులతో పండుగకు ఆహ్వానం పలికారు. ఘుమఘుమలాడే పిండివంటలతో అతిథి మర్యాదలు అదరహో అనిపించాయి. పండుగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాంతి శోభను రెట్టింపు చేశాయి.జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు హోరెత్తుతున్నాయి. ఊరూవాడా చిన్నాపెద్దా ఆటపాటలతో ఆనందంలో మునిగి తేలుతున్నారు.నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకాల గ్రామంలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు,నాగిరెడ్డి పల్లి లో ఎద్దుల బండి గిరక పోటీలు,పాతర్ చెడ్ లో కాబ్బడ్డీ పోటీలు,కుమార్ లింగం పల్లీ లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు.అన్ని రకాల మండల స్థాయి పోటీలు నిర్వహించారు.నలుమూలల నుంచి వచ్చిన వారు పోటీల్లో పాల్గొన్నారు.నర్వ మండలం లో ఆయా గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విస్సన్నపేట వరి ఓంకార్ గారి పుట్టినరోజు వేడుకలు




జనవరి 15 పొదిలి (జనం రిపోర్టర్ ):విస్సన్నపేట వరి ఓంకార్ గారి పుట్టినరోజు ఈరోజు తన పుట్టినరోజు సందర్భంగా వారి సతీమణి శ్రీమతి విజయ రాణి గారు ఈరోజు భోజనం పంపిణీ దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ తరపున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో నిరుపేదల మధ్యలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తదుపరి ఈరోజు పుట్టినరోజు జరుపుకున్న ఓంకార్ గారికి శుభాకాంక్షలు తెలిపిన తరువాత నిరుపేదలకు మంచి భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రాధా, శ్రీను, నరసింహారావు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జిల్లావ్యాప్తంగా అంబరాన్నింటిన సంక్రాంతి సంబరాలు







వనపర్తి ప్రతినిధి, (నర్వ)(జనం రిపోర్టర్ ):సంబరాల సంక్రాంతితో పల్లెల్లో సందడి నెలకొంది. రంగురంగుల ముగ్గులతో పండుగకు ఆహ్వానం పలికారు. ఘుమఘుమలాడే పిండివంటలతో అతిథి మర్యాదలు అదరహో అనిపించాయి. పండుగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాంతి శోభను రెట్టింపు చేశాయి.జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు హోరెత్తుతున్నాయి. ఊరూవాడా చిన్నాపెద్దా ఆటపాటలతో ఆనందంలో మునిగి తేలుతున్నారు.నారాయణపేట జిల్లా నర్వ మండలం లంకాల గ్రామంలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు,నాగిరెడ్డి పల్లి లో ఎద్దుల బండి గిరక పోటీలు,పాతర్ చెడ్ లో కాబ్బడ్డీ పోటీలు,కుమార్ లింగం పల్లీ లో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు.అన్ని రకాల మండల స్థాయి పోటీలు నిర్వహించారు.నలుమూలల నుంచి వచ్చిన వారు పోటీల్లో పాల్గొన్నారు.నర్వ మండలం లో ఆయా గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఎల్ పి జి సిలిండర్ వాడకంపై అవగాహన



మడకశిర (జనం రిపోర్టర్ ):అమరాపురం మండలం పరిధిలో కాచికుంట గ్రామంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ అనంతపురం సేల్స్ ఏరియా వారి ఆదేశాల మేరకు శ్రీ సాయిదుర్గ హెచ్ పి గ్యాస్ నిర్వాహకులు జి.బి. శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కాచికుంట ఆర్ డి టీ కాలనీ యందు సిలిండర్ వాడకం మరియు భద్రతా సూచనల గురించి ప్రజలకు వివరించారు,అదే విధంగా ఉచిత స్టౌవ్ సర్వీస్ క్యాంపును నిర్వహించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉదుగురు శంకర్, రాజప్ప,నరసింహామూర్తి,గ్యాస్ సిబ్బంది కరుణాకర్,శ్రీధర్,నాగరాజు,రవికుమార్, పృథ్వీ ఎల్పిజి ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న మృతి





(వనపర్తి జిల్లా ప్రతినిధి) మక్తల్ (జనం రిపోర్టర్ ):ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. దాసర్ దొడ్డి గ్రామంలో కొండన్న భౌతిక కాయానికి జ్యోతి రావు పూలే బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు నివాళులు అర్పించారు. బహుజన సమాజ్ పార్టీ పార్టీ నారాయణపేట మాజీ జిల్లా అధ్యక్షులు పార్టీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, మఖ్తల్ అసెంబ్లీ ఇంచార్జి పాలెం వెంకటయ్య, క్రిష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, మఖ్తల్ మండలం అధ్యక్షులు పరశురాం కొండ న్న శ్రద్ధాంజలి ఘటించారు.

# పెదకాకాని సుందరయ్య కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని బుధవారం సి ఐ టి యు ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు ,ముగ్గుల పోటీ, మ్యూజికల్ చేర్స్, లెమన్ స్పూన్,, పోటీలో నిర్వహించారు వందమంది పైన పిల్లలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ ఆటల పోటీలలో ప్రథమ బహుమతి జుట్టి రాజ్యలక్ష్మి, ద్వితీయ బహుమతి ఎస్.కె షామ్యా ద్వితీయ బహుమతి ఎస్.కె సుహానా గెల్చుకున్నారు పోటీలలో గెలుపొందిన వారికి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కె పద్మ విజేతలకు బహుమతులు ఇచ్చారు ఈ కార్యక్రమను ఉద్దేశించి కే పద్మ మాట్లాడుతూ పండగలన్నిటిలో సంక్రాంతికి లెగిసి ఉందని సాంస్కృతిక పునర్జీవానికి సంక్రాంతి నెలవు అని చెప్పారు సంక్రాంతి పండుగ మన చరిత్రను సంప్రదాయాలను స్ఫూర్తి నిస్తుంది సృతిక కార్యకలాపాలను తెలుపుతుందని అన్నారుసంక్రాంతి వ్యవసాయ పండుగ రైతులకు పిల్లలకు పెద్దలకు ఇంటిల్లిపాదికి దాన్యం పంటలు పుష్కలంగా ఇంటికి వచ్చే టైం లో ఈ పండగ జరుపుకోవడం జరుగుతుందని సంక్రాంతికి పిండి వంటలు బహుమతులు పంచిపెట్టే సంప్రదాయం ఉండేదని అది అన్ని తరగతుల ప్రజల ఐక్యమత్యంగా ఉంచేదని సంక్రాంతి ప్రకృతికి ధన్యవాదాలు తెలియజేసే పండుగని శారీరక శ్రమ కటోర శ్రమ మర్చిపోయి ప్రజలందరూ కలిసి మెలసి ఆనందంగా ఈ పండగ జరుపుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో షేక్, మస్తానమ్మ, లక్ష్మీకాంతమ్మ, కే, భాగ్యలక్ష్మి, షేక్, బాజిద్ బి, బి, శరణ్య, జి నందిని, తదితరులు పాల్గొన్నారు





# మంత్రి పొన్నం కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కురుమ సంఘం నాయకులు



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):మకర సంక్రాంతి పర్వ దినం సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బిసి సంక్షేమ,రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి కురుమ సంఘం నాయకులు మర్యాద పూర్వక%శీ%గా కలిసి బొకే,శాలువాతో సన్మాన చేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....మా కురుమలకు అన్నింట్లో తగు ప్రాధాన్యతనివ్వాలని, ప్రత్యేక కురుమ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని,కురుమల పలు సమస్యలను పరిష్కాము చేయవలసింది గా వారు కోరారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా కురుమ సంఘం నాయకులు అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల భీరయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎంపీ వల్లభనేని బాలసౌరి,ఎమ్మెల్యే నజీం



గుంటూరు(జనం రిపోర్టర్): గుంటూరు పట్టణం తూర్పు నియోజకవర్గం నెహ్రు నగర్ 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయి శెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) గార్ల ఆయి శెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నెహ్రూ నగర్ ఆరవ లైన్ లో జనవరి ఒకటవ తారీఖు నుండి ఘనంగా నిర్వహించబడుతున్నాయి.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో శ్రీమాన్ వింజమూరి ఆకాష్ శ్రీనివాసచార్యులు వేద పండితులు గారి పర్యవేక్షణలో శ్రీ రంగనాయకి శ్రీ గోదా దేవి సహిత శ్రీ రంగనాథ స్వామి వారి ధనుర్మాస పూజలకు ఈనెల ఒకటవ తారీఖు నుండి 18వ తారీకు వరకు నిత్య కార్యక్రమాలు జరుగును. ప్రజలందరూ ఆయురారోగ్యంగా,సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వార్ల ఆధ్వర్యంలో పూజలు,యాగాలు,హోమాలు నిర్వహిస్తున్నారు.ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమాలలో భాగంగా పండుగ రోజు ఉదయం పూట గంగిరెద్దు ల వారు వచ్చి విన్యాసాలు చేశారు.మహిళలతో,చిన్న పిల్లలతో కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.మహిళలు పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ, ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి మహిళలకు కుర్చీ లాటలు నిర్వహించి ఆటలలో పాల్గొన్న వారికి కొన్ని బహుమతులు ఇచ్చినారు.సాయంత్రం సమయంలో ముగ్గుల పోటీలలో,కుర్చీల ఆటలలో సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన వారికి మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి మరియు గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ గార్ల చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు.మచిలీపట్నం ఎంపీ బాలసౌరి గారు మాట్లాడుతూ ముందుగా కార్పొరేటర్ ఆయిశెట్టి కనక దుర్గ శ్రీనివాస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఈ కార్యక్రమాలను గత 15 రోజుల నుండి స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ప్రజలకు మంచి జరగాలని ఉద్దేశం తో యాగాలు,హోమాలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ఎంతో వ్యయంతో కూడిన సరే వెనకడుగు వేయకుండా గత కొన్ని సంవత్సరముల నుండి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న కార్పొరేటర్ దంపతులు చాలా గొప్ప వారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమాలను వీక్షించడానికి భారీగా ప్రజలు వచ్చారు.గుంటూరు పట్టణ ప్రజలందరూ ధనుర్మాస పూజలకు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవలసినదిగా మరియు సంక్రాంతి సంబరాలలో పాల్గొనవలసిందిగా కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) తెలిపియున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే నజీర్ అహ్మద్,కూటమి నేతలు, కార్యకర్తలు,అభిమానులు,పట్టణ ప్రజలు,ఆయిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ కమిటీ వారు పాల్గొని ఈ కార్యక్రమం ను భారీగా విజయవంతం చేశారు.

# వికలాంగురాలు" శ్రీ.శే" బొట్ల పద్మ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పంపిణీ.



వరంగల్: (జనం రిపోర్టర్):అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్ మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ముచింపుల గ్రామానికి చెందిన బోట్ల పద్మ అనారోగ్యంతో మృతి చెందిన బొట్ల పద్మ కుటుంబానికి ప్రకాడ సానుభూతి సంతాపాన్ని తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల దుగ్గొండి మండల అధ్యక్షులు సానబోయిన రవీందర్, తెలంగాణ దళిత విద్యావంతులు వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, బోట్ల నరేష్ ,బోట్ల దయాకర్, బొట్ల పవన్, కోయడ కుమార్, స్వామి, రాజన్న ,మేఘం తదితరులు పాల్గొన్నారు.

# కురుమలు రాజకీయ రంగ ప్రవేశం చేయాలి

## స్థానిక సంస్థల ఎన్నికలలో కురుమలు తమ సత్తా చాటాలి

### సమిష్టిగా పోరాడితే విజయం మనదే

### కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ



కరీంనగర్, (జనం రిపోర్టర్):గంగాధర మండలం కురుమపల్లే (ర్యాలపెల్లి) గ్రామానికి విచ్చేసిన కదారి ఐలయ్య కురుమ ను పలువురు కురుమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నికై మొట్ట మొదటి సారి గంగాధర మండలం కురుమపల్లే (ర్యాలపెల్లి) గ్రామానికి విచ్చేసిన కడారి అయిలన్న కురుమను గంగాధర మండల కురుమ సంఘం అధ్యక్షులు దానె ఓదెలు కురుమ మరియు కురుమపల్లి కురుమ కుల సంఘం పెద్దలు ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా కడారి అయిలన్న కురుమ మాట్లాడుచూ....త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలోని కురుమ సంఘం నాయకులు అవకాశమున్న ప్రతి గ్రామములో ఖచ్చితంగా పోటీ చేయాలన్నారు. పార్టీలకతీతంగా వార్డ్ మెంబర్, సర్పంచ్. యం పి టి సి, జెడ్ పి టి సి,యం పి పి మొదలైన ఏ పోటీకైన కురుమలంతా ఐక్యంగా అధిక సంఖ్యలో మన జనాభాకు తగిన విధంగా అత్యధిక సంఖ్యలో పోటీచేసి గెలుపొందవలసిన అవసరము%శీ%దన్నారు. ప్రస్తుతం ఎవరికి వారుగా తమ తమ పనులలో నిమగ్నమై భిజీగా ఉన్న కురుమలు రాజకీయ రంగ ప్రవేశం చేయాలన్నారు.మన పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని కురుమ లంతా ఎవరి స్థాయిలో వారు రాజకీయ రంగ ప్రవేశం చేయాలన్నారు. గతంలో ఐక్యంగా ఇతరులకు ఓట్లు వేసిన మనం అదే ఐక్యతతో మనవాళ్లను గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమములో కురుమ సంఘం గంగాధర మండల అధ్యక్షులు దానె ఓదెలు కురుమ, కురుమపల్లి కురుమ సంఘం అధ్యక్షులు మొట్టే ఓదెలు కురుమ, కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జడ కమలాకర్ కురుమ, కురుమ సంఘం కోశాధికారి దానె నర్సయ్య కురుమ, పెద్దలు మొట్టే నర్సయ్య కురుమ, ఇరుమల్ల కొమురయ్య కురుమ, పెద్ద కురుమలు దానె భీరయ్య కురుమ, దానె నర్సయ్య కురుమ, మాజీ ప్రధాన కార్యదర్శి ఇరుమళ్ల మల్లేశం కురుమ, కరీంనగర్ బీరప్పస్వామి దేవాలయ కమిటి ప్రధాన కార్యదర్శి దానె అశోక్ కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈరల్ల విజయ్ కుమార్ కురుమ, కురుమపల్లి కురుమలంతా సంక్రాంతి భీరయ్య పండుగ రోజు హాజరై హార్ధిక శుభాకాంశాలు తెలుపారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల వారి ఆధ్వర్యంలో ఘనంగా కవి రాజు త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతి వేడుకలు



త్రిపురనేని(జనం రిపోర్టర్): రామస్వామి చౌదరి న్యాయవాది, ప్రముఖ హేతువాద రచయిత, సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధుడు, కవి రాజు త్రిపురనేనిని హేతువాదం, మానవతావాదాలను తెలుగు సాహిత్యంలోకి మొదటి సారిగా ప్రవేశపెట్టిన కవిగా భావిస్తారు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ కొనియాడారు. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో బుధవారం త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం సర్దార్ బేగ్ గారు మాట్లాడుతూ త్రిపురనేని రామస్వామి 1887 జనవరి 15 న కృష్ణా జిల్లా, అంగలూరు గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించాడు. రామస్వామి రైతు కుటుంబములో పుట్టినా చిన్నప్పటినుడి సాహితీ జిజ్ఞాసతో పెరిగాడు. తన 23వ యేట మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడైనాడు. 1911లో ఇంటర్మీడియట్ చదవడానికి బందరులోని నోబుల్ కళాశాలలో చేరాడు. 1914లో న్యాయశాస్త్రం చదివేందుకు డబ్లిన్ వెళ్లాడు. స్మృతులు, పురాణాలు, వ్యవస్థీకృత మతము వలన వ్యాపించిన కుల వ్యవస్థ మీద, సామాజిక అన్యాయాల మీద ఆయన పూర్తి స్థాయి ఉద్యమము ప్రారంభించాడు. సంస్కృత భాషలో ఉన్న పెళ్ళి మంత్రాలను తెలుగులోకి అనువదించి, అచ్చులో సరళమైన వివాహ విధి అను పద్ధతిని తయారు చేసాడు. ఆంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడాడు. ఈయన చేసిన ముఖ్య రచనలు: సూతపురాణము శంబుకవధ, సూతాశ్రమ గీతాలు, ధూర్త మానవ శతకము, ఖూనీ, భగవద్గీత, రాణా ప్రతాప్, కొండవీటి పతనము, కుప్పుస్వామి శతకం, గోపాలరాయ శతకం, పల్నాటి పౌరుషం, వివాహవిధి. త్రిపురనేని రామస్వామి మనసా, వాచా, కర్మణా సంస్కర్తగా మెలిగాడు. తన పేరులో ఉన్న కుల చిహ్నం ని తొలగించుకున్న ఆదర్శమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల నూతన అధ్యక్షుడిగా ప్రభాకర్ రెడ్డి



నార్పల,(జనం రిపోర్టర్): బీజేపీ మండల అధ్యక్షులుగా గుంజేపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభాకర్ రెడ్డి ని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతీయ భావాలతో భారతీయ జనతా పార్టీలో చేరి ఆర్మీ సెల్ కు జిల్లా కన్వీనర్ గా పని చేసినట్లు తెలిపారు. మండల కన్వీనర్ గా ఎంపిక కావడానికి కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు,మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అందరిని కలుపుకుని మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, ఎస్సి మోర్చా మాజీ మండల అధ్యక్షులు అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు వెంకటయ్య,వడ్డె వినోద్, వెంకటస్వామి,మాజీ ఆర్మీ పెద్దిరెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది గడమల్ల వరలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా, వారిని ఆశీర్వదించిన- రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్....



రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:జనవరి 15. గోదావరి ఖని పట్టణం కు చెందిన గడమల్ల వరలక్ష్మి -రాకేష్ న్యాయవాది తెలంగాణ పిసిసి లీగల్ సెల్ కన్వీనర్ పుట్టినరోజు సందర్భంగా, రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో, రాబోయే కాలంలో మరెన్నో ఉన్నత పదవులను పొందాలని, ఆమెను



రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది తెలంగాణ పిసిసి లీగల్ సెల్ కన్వీనర్ గడ మల్ల వరలక్ష్మి -రాకేష్ రామగుండం ఎమ్మెల్యే రాజుఠాగూర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం న్యాయవాది వరలక్ష్మి తన పుట్టినరోజు సందర్భంగా జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలోని నిస్సాయుల, ప్రగతి నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో, నిస్సయుల మధ్య వరలక్ష్మి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం పేదలకు బియ్యాన్ని, నిరుపేద పిల్లలకు పాకెట్ మనీ న్యాయవాది వరలక్ష్మి చేయూతను అందించారు, సేవ స్ఫూర్తిని చాటరు. దీనికి పలువురు ప్రముఖులు వరలక్ష్మి చేసినటువంటి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వాహకులు దయానంద్ గాంధీ, సామజిక వేత్త మాజీ పోలీస్ దేవి లక్ష్మీ నరసయ్య, మద్దెల శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# : నూతన సంవత్సర క్యాలెండర్ - 2025 ని ఆవిష్కరించిన ఆకుల విజయ్ కుమార్ ఏ బాబు





నార్పల (జనం రిపోర్టర్): మండల కేంద్రంలో గల టిడిపి పార్టీ కార్యాలయంలో జనం న్యూస్ కి చెందిన నూతన సంవత్సరం - 2025 క్యాలెండర్ ని ఆకుల బాబు ఆవిష్కరింప చేశారు. అదేవిధంగా మండల ప్రజలందరికీ ఆకుల బాబు మకర సంక్రాంతి మరియు కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల కిషోర్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ సాలేహా, ఇస్మాయిల్, ప్రదీప్ ఆచారి, కుమార్, వార్డ్ మెంబెర్ కొత్త మిద్దె భూషణ, మల్లారెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ - 2025 ని ఆవిష్కరించిన సింగవరం ఇస్మాయిల్





నార్పల(జనం రిపోర్టర్): మండల కేంద్రంలో గల టిడిపి పార్టీ కార్యాలయంలో జనం న్యూస్ కి చెందిన నూతన సంవత్సరం - 2025 క్యాలెండర్ ని టిడిపి కార్యకర్త సింగవరం ఇస్మాయిల్ ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ అలియాస్ బాబు, ఆకుల కిషోర్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ సాలేహా, ఇస్మాయిల్, ప్రదీప్ ఆచారి, కుమార్, వార్డ్ మెంబెర్ కొత్త మిద్దె భూషణ, మల్లారెడ్డి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంటిపల్లి లో కబడ్డీ పోటీలు



వనపర్తి ప్రతినిది(జనం రిపోర్టర్): గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన దాతలు వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గుంటీ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో గ్రామ గ్రామ యువకుల ఆధ్వర్యంలో బుధవారం ఒకరోజు గ్రామ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి దాతలు పెంకుల వెంకటేష్ జీ పవన్ టీం కి 5016రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి ఎన్ రవి మాజీ వార్డ్ మెంబర్ పెంకుల మనోహర్ మాజీ ఉపసర్పంచ్ రెండవ ప్రైజ్ గెలుపొందిన టీం ఎం శేఖర్ టీం మూడవ బహుమతి ఎస్ రాజు 1500 రూపాయలు బహుమతి గెలుపొందిన టీం అనిల్ టీం కి 1500 వందల రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ పెద్ద పాల్గొన్నారు

## యడ్లబండిపై పండుగకు...

## 200 రకాల పిండివంటలతో కొత్త అల్లుడికి భోజనం.

## అలనాటి సంప్రదాయాలను ఆసక్తిగా చూసిన గ్రామస్థులు.



మొగల్తూరు,(జనం రిపోర్టర్):అందరూ అనందంగా జరపుకునే పెద్ద పండుగ సంక్రాంతి. ఏడాదికి ఒకసారి జరుపుకునే ఈ పండుగకు ప్రతీ ఇంట కొన్ని నెలల ముందు నుండి పండుగ నాలుగు రోజులు ఆనందంగా గడుపుకోవడానికి అనేక ఆలోచనలు చేసి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. అందుల్లోనూ గోదావరి జిల్లాలకు సంక్రాంతి పండుగ పెట్టింది పేరు. నేటి ఆధునిక యుగంలో ఈ పండుగకు సంబందించి అలనాటి సంప్రదాయలను మర్చిపోతున్నారు. మొగల్తూరుకు చెందిన లక్ష్మీ హరిప్రియ ట్రేడర్స్ అధినేత



అనంతపల్లి ఫణి ఝాన్సీ దంపతులు చిన్న కుమార్తె విష్ణుప్రియ కు గుంటూరుకు చెందిన త్రిపురమల్లు వైష్ణవ్ తో 2024 ఫిబ్రవరి నెలలో వివాహం అయ్యింది. తొలి పండుగకు అల్లుడుతో పాటు కుటుంబ సభ్యులను పండుగకు తీసుకురావడం అనవాయితీ. ఇక పెద్ద కుమార్తె లక్ష్మీ హరిప్రియకు భీమవరంకు చెందిన ఒబిలిశెట్టి వినయ్ రాజ్ కుమార్ తో మూడెళ్ళ క్రితమే వివాహం కాగా వీరికి ఒక కుమారుడు కలరు. ఇద్దరు కుమార్తెలను సంక్రాంతి పండుగకు పుట్టింటికి తీసుకువచ్చే క్రమంలో అలనాటి సంప్రదాయాలను గుర్తు చేస్తూ మొగల్తూరు గ్రామ ప్రవేశం వద్ద నుండి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు అల్లుడు లను యడ్లబండి పై ఊరేగి స్తూ పుట్టింటికి తీసుకువచ్చారు. అలనాటి సంప్రదాయాలతో అల్లుడులు, కుమార్తెలను యడ్లబండి పై ఊరేగిస్తూ తీ సుకువెళ్ళడంతో గ్రామస్థులు, సమీప గ్రామాల ప్రయాణీకులు వింతగా తిలకించి పూర్వ కాల సంప్రదాయాలు ఇలా ఉండేవంటూ గుర్తు చేసుకున్నారు. ఇక కొత్త అల్లుడు గుంటూరు అబ్బాయి వైష్ణవ్ కు తొలి పండుగ కావడంతో 200 రకాల పిండివంటలతో విందు ఏర్పాటు చేశారు. గుంటూరు అబ్బాయి కుటుంబీకులకు గోదావరి జిల్లాల సంక్రాంతి పండుగకు అల్లుడు మర్యాదలను చూసి ఆనందం వ్యక్తం చేశారు.

## భూ వ్యాపారులు ఇష్టానుసారంగా అధికారులను ప్రభావితం చేసి మాయం చేస్తున్న చెరువులు,కుంటలు



వరంగల్ :(జనం రిపోర్టర్):ఆత్మకూరు మండలంలో హౌసు బూజుర్గు గ్రామంలో పెద్ద చెరువు ఉంది. సుమారు కొన్ని వందల ఎకరాలు, ఆరు గ్రామాల పొలాలు ఈ చెరువు నీటితోనే పంటలు పండుతాయి. మత్స్యకారులు చేపలు పెంచుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఇవేవీ లెక్క చేయకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తాయిలాలకు ఆశపడి ఇష్టానుసారంగా ఎన్ఓసీలు, అనుమతులు ఇవ్వడం విడ్డూరం.అధికారులు చేసిన తప్పిదాలతో కొందరు వ్యక్తులు సాధారణ ప్రజలను బలిపశువులను చేశారని తెలుస్తోంది. గొలుసు కట్టు చెరువులకు తెలంగాణ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్ ..ఇలాంటి చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి భవనాలకు అనుమతులు ఇవ్వకుండా ఉండాలని ఆత్మకూర్ మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# చెన్నుపల్లివారిపాలెంలో ముగ్గుల పోటీలు



రేపల్లె (జనం రిపోర్టర్): మండలంలోని చెన్నుపల్లివారిపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీలలో వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమతం ఫౌండేషన్ మేనేజింగ్ కమతం సాంబశివరావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సృజనాత్మకతతో రంగవల్లులను తీర్చిదిద్దటం జరిగిందన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కమతం సాంబశివరావు, కమతం ఫౌండేషన్ ట్రస్టీ కమతం విజయకుమారి, టిడిపి నాయకురాలు నాగశ్రీ అతిథులుగా పాల్గొన్నారు.

## బండి సంజయ్ కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని కరీంనగర్ ఎంపీ ఆఫీసు లో చొప్పదండి బీజేపీ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం శాలువాతో సన్మానించి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమం లో బండి సంజయ్ మాట్లాడుతూ....చొప్పదండిలో బీజేపీ పార్టీ ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని,ముందున్న స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుమండ్ల కోటేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తాట లో వెరైటీ కోడిపందాలు



మొగల్తూరు(జనం రిపోర్టర్ ):సంక్రాంతి వచ్చిందంటే చాలు ఉపయోగ గోదావరి జిల్లాల్లో కోడిపందాల హడావిడి మాములుగా ఉండదు. కోడిపందాలు అన్నిచోట్ల జరుగుతాయి కానీ వెరైటీ పందాలు కొన్నిచోట్ల జరుగుతాయి అదేవిధంగా పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తాట గ్రామంలో వెరైటీ కోడిపందాలు నిర్వహించారు. వీటిని రింగ్ పందాలు అని అంటారు. ఒక రింగ్ ఆకారంలో బరిని గీసి ఒకేసారి ఐదుకు పందెం కోడిపుంజులను వదులుతారు. చివర వరకు నిలబడి పోట్లాడిన పుంజునే విజేతగా ప్రకటిస్తారు. అటువంటి పందాలను కొత్తట గ్రామంలో నిర్వహించడంతో పందెం రాయుళ్లు లో మంచి జోష్ పెరిగింది. కొత్తాట ఆటగ్రామంలో సత్తినేని శ్రీనివాస తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రింగు పందాలు నిర్వహించడంతో ఆ పందాలను తిలగించేందుకు తెలంగాణ లో హైదరాబాద్, కర్ణాటక లో బెంగళూరు నగరాల నుండి వచ్చినటువంటి వీక్షకులు ఆసక్తిగా తిలకించారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఆకుల విజయ్ కుమార్ (బాబు)



నార్పల(జనం రిపోర్టర్ ):బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల విజయకుమార్ అలియాస్ బాబు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డ్ మెంబర్ కొత్త మిద్దె నాగభూషణ, సింగవరం ఇస్మాయిల్, ప్రదీప్ ఆచారి, సాలేహా, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు, వనపర్తి జిల్లా ,జనం న్యూస్: బిఆర్ఎస్ యువ నాయకుడి పరామర్శ




పెబ్బేరు పట్టణ (జనం రిపోర్టర్ ): యువ నాయకులు శ్రీ ఎద్దుల సాయినాథ్లి గారి తండ్రి గారు కీ"శే" ఎద్దుల రాములు గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రవీణ్ కుమార్ సార్ గారు నేడు ఎద్దుల




సాయినాథ్ గారిని స్వగృహనికి విచ్చేసి వారిని పరామర్శించి వారి కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు...ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ సార్ గారు మాట్లాడుతూ కీ"శే"ఎద్దుల రాములు గారితో వారికున్న పరిచయాన్ని,జ్ఞాపకాలను పంచుకుని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. ఇట్టి




కార్యక్రమంలో మున్సిపల్ వైస్- చైర్మన్ కర్రెస్వామి గారు,మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి గారు, గోపిబాబు గారు, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి గారు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజశేఖర్ గారు, సిద్ధిరాములు గారు,సురేష్ గారు,భీష్మ గారు, ఉపాధ్యాయులు శివశంకర్ గారు, మరియు కాలనీ మహిళలు, యువకులు పాల్గొన్నారు...

# ఎద్దుల బండి గిరక పోటీల్లో అపశృతి ముగ్గురికి తీవ్ర గాయాలు



వనపర్తి ప్రతినిధి నర్వ (జనం రిపోర్టర్ ):మక్తల్ నియోజకవర్గం లోని నర్వ మండలం ఉందే కోడు గ్రామంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బండ్ల గిరక పోటీల్లో అపశృతి చోటు చేసుకుంది. గ్రామంలో పోటీలు నిర్వహిస్తున్న సందర్భంలో ఎద్దులు జనాలపైకి



దూసుకెల్లడంతో ముగ్గురు గాయపడ్డారు. జనాల తొక్కిసలాటలో ఉప్పరి హనుమంతు, ఉమాపతి, చిలుక నరసింహులు గౌడ్ గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో గాయపడ్డ వారిని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి పసుల నీరజ్ పరామర్శించారు. గ్రామంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అనుమతులు లేకుండా ఎద్దుల బండ్ల గిరక పోటీలు నిర్వహించడంపై ఆయన మండిపడ్డారు. ఇలాంటి సమాచారం అనుమతి లేకుండా ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సైతో నీరజ్ మాట్లాడగా వెంటనే పోటీలు నిలిపి వేశారు. గాయపడ్డ వారిని గ్రామ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ గౌడ్ పరామర్శించారు.

# కమలం పార్టీ పట్టణ అధ్యక్షులుగా చిల్ల శ్రావణ్ కుమార్ నియామకం



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):చొప్పదండి కమలం పార్టీ పట్టణ అధ్యక్షులుగా చిల శ్రావణ్ కుమార్ నియమితులయ్యారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా బీజేపి పార్టీ కార్యాలయం లో కస్యం వేంకటేశ్వర రావు,ఎన్నికల ఇన్చార్జి ఆద్వర్యంలో ఎంపిక నిర్వచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ....నా పై నమ్మకం ఉంచి నా నియామకానికి సహకరించిన కేంద్ర హెూ%శీ% శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్,బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్,నాగేశ్వర్ రెడ్డి,బాస సత్యనారాయణ,కొమల ఆంజనేయలు,జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్,మాడ వెంకట్ రెడ్డి, లక్ష్మీ నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం,గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కర్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి,సొల్లు అజయవర్మ,ఎలేటి చంద్రారెడ్డి,గుంటుక శంకర్,బోడ భాస్కర్ రెడ్డి, మచ్చ బాలరాజు, విలసాగరం రామచంద్రం, అరికాంతపు అనిల్ రెడ్డి, చొప్పదండి పట్టణ,మండల బిజెపి నేతలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శ్రావణ్ అన్నారు.

## గుంటి పల్లి గ్రామం లో ఘనంగా ముగిసిన సంక్రాంతి క్రీడలు




వనపర్తి ప్రతినిధి (ఆత్మకూర్ )(జనం రిపోర్టర్ ):వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గుంటి పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ పెద్దల, యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి.గుంటి పల్లి గ్రామంలోని యువత నాలుగు టీములుగా విడిపోయి మూడు రోజులు ఆనంద ఉత్సవాల మధ్య స్నేహపూరిత వాతావరణంలో కొనసాగాయి అనంతరం బుధవారం రోజు సాయంత్రం బహుమతులు కార్యక్రమం . ప్రథమ బహుమతి దాత ఆత్మకూరు రుద్రాక్ష కురుమూర్తి మొదటి టీం సురేష్ టీం కు . అందజేశారు రెండవ బహుమతి దాత మాజీ ఎంపిటిసి ఆర్ పరమేష్ సింగల్ విండో అధ్యక్షులు రాములురెండవ టీం మనోహర్ టీంకు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ క్రీడలు నిర్వహించినట్లు పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుజాత ప్రకాష్ మరియు జూరాల గ్రామ పెద్దలు చిన్న నరసింహ మధు పాషా టీవీ9 శ్రీనివాసులు గుంటీపల్లి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులతో సంక్రాంతి ఉత్సవాల నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
### మల్లికాంబ మనోవికాస కేంద్రం సేవలు అద్భుతం



(జనం రిపోర్టర్ ): మానసిక దివ్యాంగుల అభ్యున్నతి కోసం పాటుపడతానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో నేడు సంక్రాంతి



ఉత్సవాలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,కుమారుడు, కూతురు దొంతి అవియుక్త్ రెడ్డి,దొంతి అనన్యరెడ్డి లతో పాటుగా మానసిక దివ్యాంగులతో కలిసి జరుపుకున్నారు. అనంతరం దివ్యాంగులు నిర్వహించినటువంటి హరిదాసుల పద్యాలు, చిన్నారుల విన్యాసాలు, తిలకించి వారికి బహుమతులను అందజేశారు.అనంతరం



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస్ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు దివ్యాంగులకు కావలసినటువంటి పరికరాలను అందిస్తామని, నిరంతరం వారికి కావలసినటువంటి బియ్యంతో పాటు నిత్యవసరాలు అందిస్తామని పిల్లల ఆరోగ్యం పట్ల వైద్యుల సౌకర్యాన్ని కూడా కనిపిస్తామని అన్నారు.

## హ్యాట్రిక్ విజయాలు సాధించిన రాజు టీం



మడకశిర (జనం రిపోర్టర్ ):మడకశిర నగర పంచాయతీలో సంక్రాంతి పండుగ సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది చాకలి కుంటలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్స్ లో రాజు టీం మరియు రెడ్డి టీం తలపడ్డాయి మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రెడ్డి టీం 8 ఓవర్లలో 70 పరుగులు చేశారు అదేవిధంగా రాజు టీం 5.3 బంతుల్లోనే 71 పరుగు సునయసనంగా చేంజ్ చేయడం జరిగింది అందులో బెస్ట్ ఆల్ రౌండర్ రాజు 7 బంతుల్లో 15 పరుగులు చేయగా 3 వికెట్లు తీశారు అదేవిధంగా నాగార్జున 4 సిక్స్ లతో 30 పరుగులు చేశారు బుజ్జి 3 సిక్సులతో 26 పరుగులు చేయగా 8 వికెట్స్ తేడాతో ఘన విజయం సాధించిన రాజు ఫ్రెండ్స్ 11 టీం అదేవిధంగా విన్నర్స్ టీమ్ కు 5116 రూ నగదు తో పాటు ట్రోఫీ అదేవిధంగా రన్నర్ టీం కు 3000 రూ తో పాటు ట్రోఫీని అందజేసినట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పవన్ కుమార్ నాగభూషణ మారుతి అంజప్ప రాజప్ప మ్యాచ్ కార్యనిర్వాహకులు ఈశ్వర్ రాజ్ కుమార్ అంబ్రిష్ మంజునాథ్ హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ శాఖ మంత్రికి
### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మెల్లంపూటి ,శివకృష్ణ చౌదరి




నార్పల(జనం రిపోర్టర్ ):బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మను కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెల్లంపూటి, శివ కృష్ణ చౌదరి. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం “తొలగింపుకు”, “తరలింపుకు” సన్నాహాలు.....!



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 15. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,తెనాలిలో అంబేద్కర్ విగ్రహం ముట్టుకోవడానికి ఉచ్చ పోసుకుంటున్న ప్రజా ప్రతినిధులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తెనాలిలోని ఐతనగర్ జంక్షన్ లో దాదాపు కోటి రూపాయల అంచనా తో నిర్మించ తలపెట్టిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం “తరలించేందుకు” “తొలగించేందుకు” అధికార మదంతో తెనాలి శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి, నాదెండ్ల మనోహర్ వ్యవహరిస్తే, అక్కడి దళిత సంఘాలు తీవ్రంగా ప్రతిఘటించాయి. జనసేన పార్టీ నుండి ఎన్నికైన నాదెండ్ల మనోహర్ అధికార మదంతో వ్యవహరిస్తున్న తీరుపై జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు అక్కడి దళిత సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. దళిత సంఘాల వ్యతిరేకతతో తోక ముడిచిన మంత్రి, నాదెండ్ల మనోహర్ , దళిత సామాజిక వర్గానికి చెందిన తెనాలి మున్సిపల్ కమిషనర్ తెనాలి సిఐని ఉపయోగించి, అంతర్గతంగా విగ్రహ కూల్చివేతకు మంత్రి నాదెండ్ల మనోహర్ ,పావులు కలుపుతున్నట్లు సమాచారం అంతేకాకుండా,మంత్రి నాదెండ్ల మనోహర్ వెంట ఉండే విశ్వాసం గల కుక్కలను రంగంలోకి దింపి మొరగడం మొదలుపెట్టించారు

**“ఆంధ్రప్రదేశ్ లో అలా”...!**

**తెలంగాణలో రాష్ట్రంలో ఇలా....!!**

మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తీరును నిరసిస్తూ, సమిష్టిగా దళిత సంఘాలు ఏకం కావలసిన అవసరం ఉంది...! రామగుండం




తెలంగాణ రాష్ట్రం పెద్ద పల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో కూడా 17 సంవత్సరాల క్రితం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఏర్పాటుచేసిన, (ముందు) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం “తొలగించేందుకు”,తరలింపుకు” కుట్ర.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో నాడు,14,4,2007 న కేంద్ర మాజీమంత్రి, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దివంగతులు కాక,జి. వెంకటస్వామి గారి, ఆర్థిక సహకారం తో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి దివంగత,కోనేరు రంగారావు , నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాలు పౌర సరఫరాల శాఖ,మంత్రి, నేడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు నాడు కార్మిక శాఖ మంత్రి, నేడు బెల్లంపల్లి శాసనసభ్యులు కాక తనయుడు గడ్డం వినోద్ వెంకటస్వామి , ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ,ఫరీదోద్దీన్ , మొన్నటి వరకు బి,ఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర సంక్షేమ ఎస్సి అభివృద్ధి, వృద్ధుల, వికలాంగుల సంక్షేమ,శాఖ మంత్రి ప్రస్తుతం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , నాడు మేడారం అసెంబ్లీ నియోజకవర్గానికి చివరి ఎమ్మెల్యేగా కొనసాగారు. వారి పేరు కూడా శిలాఫలకంపై ఉంది, నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వం మాజీ విప్, మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ అందరి సమక్షంలో అంగరంగ వైభవంగా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి ముందు టీ జంక్షన్ వద్ద, అప్పటి రామగుండం మున్సిపల్ చైర్మన్ దివంగత బడికల రాజలింగం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఏర్పాటుచేసిన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం అక్కడ ఎందుకు అనుకున్నారో ఏమో కానీ, దివంగత కాక,జీ వెంకటస్వామి , మునిసిపల్ శాఖ మంత్రి కోనేరు రంగారావు , రామగుండం మున్సిపల్ చైర్మన్ దివంగత బడికల రాజలింగం పరమపదించారనుకున్నారో ఏమో,, రామగుండం మున్సిపల్ టీ జంక్షన్ ను అభివృద్ధి చేయాలన్న పేరిట, కాకా,జీ వెంకటస్వామి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏకంగా “తొలగింపుకు”,తరలింపుకు” మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కొంతమంది కుట్ర చేస్తున్నట్లు సమాచారం.కాక జి వెంకటస్వామి కి అమితమైన, ప్రేమగల పేరున్న గోదావరిఖని పట్టణంలో, తన స్వహస్తాలతో ఏర్పాటుచేసి, ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కుట్రపూరితంగా కొంతమంది మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల తీరును నిరసిస్తూ గోదావరిఖని పట్టణానికి తల మానికంగా, దిక్సూచిగా కేంద్ర బిందువుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని “తరలించకుండా”, తొలగించకుండా” కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తరలించేందుకు, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న అధికారులపై రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుదృష్టికి, పెద్ద పల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ దృష్టికి, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు ఈ ప్రాంతంతో పేగు బంధం ఉన్న అడ్లూరి లక్ష్మణ్,కుమార్ దృష్టికి, కాక జి వెంకటస్వామి తనయుడు, పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి దృష్టికి, మాజీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, బెల్లంపల్లి శాసనసభ్యులు కాకా,జీ వెంకటస్వామి తనయుడు జి వినోద్ వెంకటస్వామి దృష్టికి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టికి, తీసుకువెళ్లేందుకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ప్రయత్నిస్తుంది. అవసరమైతే నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ దృష్టికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి, రేణిగుంట్ల ప్రవీణ్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు కూడా ప్రయత్నం చేస్తుంది.ఆనాడు ఆంధ్రప్రదేశ్ హైటెక్ ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు , హైదరాబాద్ నగరంలోని ట్యాంక్ బండ్ మీద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, ఫ్లై ఓవర్ బ్రిడ్జి కట్టేందుకు సన్నహాలు చేస్తే నాడు ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం నేడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అన్ని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని, రాష్ట్రవ్యాప్త ఉద్యమం తీసి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడలు వంచింది, ఉద్యమ ఫలితంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం అక్కడే ఉంచి, ఫ్లైఓవర్ బ్రిడ్జినే మళ్లించి కట్టారు.అది దళిత సంఘాల పవర్, హైదరాబాదు మొదలుకొని గోదావరిఖని పట్టణం వరకు, ప్రధాన పట్టణాలలో ప్రధాన రోడ్లపై గోదావరిఖని పట్టణం వరకు పక్కనే ఉన్న మంచిర్యాల జిల్లా వరకు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. హైదరాబాదు నుండి మంచిర్యాల వరకు కూడా ఆయా ప్రభుత్వాలు రోడ్డు వెడల్పు ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కానీ ఏనాడు భారతరత్న బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల జోలికి గాని, మహనీయుల జోలికి గాని వచ్చిన సందర్భాలు లేవు, ముట్టుకున్న సందర్భాలు కూడా లేవు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని పట్టణంలో మాత్రం దళిత వర్గానికి చెందిన” బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం మున్సిపల్ గేటుకు ఎదురుగా ఎందుకు అనుకుంటున్నారో లేదా గత పాలకులు ఏర్పాటుచేసిన విగ్రహం ఎందుకు అనుకుంటున్నారో తెలియదు కానీ.... “విగ్రహం తొలగింపుకు” తరలింపుకు” మాత్రం సన్నహాలు చేస్తున్నట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, గత పది రోజుల క్రితంఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రోడ్డు వెడల్పు కారణంగా ప్రస్తుతం రోడ్డుపై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,విగ్రహాన్ని పది అడుగులుమున్సిపల్ ఆఫీస్ వైపు వెనుకకి, జరుపుతామని మాత్రమే చెప్పారు,అంతేకాక ప్రస్తుతము దిశను మార్చి ఉత్తరం వైపు ముఖం పెట్టే విధంగా నూతనంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఫౌంటెన్, లైటింగ్ ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలు విగ్రహం చుట్టు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ చేపట్టే,అభివృద్ధి పనులకు ఏనాడు ఆటంకం కలిగించని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,వారు,,, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అభివృద్ధి చేస్తామని చెప్పగానే సంతోషం వ్యక్తం చేశారు, అనేక సూచనలు కూడా చేయడం జరిగింది. వాటిని పక్కకు పెట్టిన అధికారులు ఏకంగా విగ్రహాన్ని తొలగించేందుకు కుట్ర పడుతున్నట్లు తెలిసింది.పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో ఆనాడు ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం, నేడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చేసిన విజ్ఞప్తి మేరకు అప్పటి రామగుండం మున్సిపల్ చైర్మన్, దివంగత బడికల రాజలింగం , పూజ్యులు కాకా,జీ వెంకటస్వామి సహకారంతో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ముందు గల టీ జంక్షన్లో ఏర్పాటు చేశారు.గత 17 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం, ప్రస్తుతం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన,సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేస్సోసియేషన్, ఇతర దళిత సంఘాల ఆధ్వర్యంలో సమిష్టి నిర్ణయాలతో, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ, కోల్ బెల్ట్ లో అన్ని వర్గాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గోదావరిఖని పట్టణానికి తలమానికంగా నిలిచిన,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం మీద, కొంతమంది, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల కన్ను పడినట్టుంది. భారత రాజ్యాంగ నిర్మాత యుగ,పురుషుడు ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఉండడం వల్ల వారికి ఏమైనా ఇబ్బంది కలుగుతుందో, లేక గత పాలకులు ఏర్పాటుచేసిన విగ్రహాన్ని తొలగించాలనుకుంటున్నారో తెలియదు కానీ, విగ్రహం తొలగింపు మాత్రం సన్నాహాలు చేస్తున్నట్లు అత్యంత విశ్వాసనీయ సమాచారం.ఈ కార్యక్రమం లో బొంకూరి మధు, మామిడిపల్లి బాపయ్య, లంక సదయ్య, కొంకటి లక్ష్మణ్,మైస రాజేష్,కాంపల్లి సతీష్, మంతెన లింగయ్య, పాలరాజేశం, బత్తుల శంకర్ఇరుగురాల కిష్టయ్య, బూడిద మహేందర్, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు బోట్ల స్వామి,దుబాసి బొందయ్య,ఆకునూరి బాలంకూస్,గద్దల శశిభూషణ్,పోగుల రంగయ్య,ఇండి బిల్లి రవీందర్ కుమార్, జనగామ శంకర్,పెగడపల్లి నారాయణ,జనగామ రాజనర్సు, ఎండి నవాబ్, బూడిద సంపత్,మేకల సురేష్,ఉప్పులేటి పవన్ కుమార్, ముల్కల అశోక్,దొమ్మటి శేఖర్,రామగిరి రమేష్,శనిగరపు రామస్వామి, శనిగరపు చంద్రశేఖర్,జనగామ రాయలింగు, కొంకటి వెంకటేష్, యాసర్ల చిరంజీవి, పేరుక రవి, కల్వల మహేందర్ ,ఇందారపు రవి,డాక్టర్ కొండ్ర దాస్, మడి పెద్ది రమేష్ పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయండి....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 15. 2025 జనవరి18వ. తేదిన స్నేహ సాహితీ గ్రంథాలయం, గోదావరి ఖని లో జరిగే ఐ ఎఫ్టియు రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ, సదస్సు కు సంబంధించిన గోడ ప్రతులను స్థానిక తిలక్ నగర్ చౌరస్తా లో ఆవిష్కరణ చేశారు. అనంతరం ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు కె.విశ్వనాథ్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి, 4 కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.4 కోడ్ ల మూలంగా కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కును కోల్పోయారని పేర్కొన్నారు. 8గంటల పని దినం స్థానంలో 12 గంటల పని భారం కార్మికుల పై మోప బడిందని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తు,కార్పోరేట్ వర్గాల సేవలో మోడీ ప్రభుత్వం తరిస్తుందని విమర్శించారు. ఇప్పటికే ఎల్ ఐ సి, బిఎస్ ఎన్ ఎల్, పోస్టల్ శాఖ, ఎయిర్ లైన్స్, ఎయిర్ పోర్ట్స్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసిందన్నారు. సింగరేణి, విశాఖ ఉక్కు లాంటి పరిశ్రమలు ప్రైవేట్ పరం చేయడానికి, అన్ని ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయల ఇవ్వాలని చెప్పిన ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. కార్మిక హక్కులు రక్షించబడాలన్న ,ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాలన్న సంఘటిత ఉధ్యమాలే శరణ్యం అని ఐ ఎఫ్టియు భావిస్తుందని విశ్వనాథ్ పేర్కొన్నారు. పోరాట ఉధృతిలో భాగంగానే జనవరి 18వ. తేదిన గోదావరి ఖని లో జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని, కార్మిక లోకానికి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. లచ్చన్న, కే ఎల్లయ్య . ఎండి కాసిం కన్నూరి రాములు, ఎస్ రాజన్న, ఏ నర్సయ్య,ఎం మల్లయ్య,కే నారాయణ,కన్నూరి రాములు, ఆరోగ్యం, తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు ముగ్గుల పోటీలు



చీరాల (జనం రిపోర్టర్ ): మండల పరిధి లో ని హసనాపురం గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద భోగి సంక్రాంతి కనుమ పండుగల సందర్భంగా మాచర్ల స్రవంతి నవీన్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో పృధివి లావణ్య మొదటి బహుమతి దేవి చందన రెండవ బహుమతి బొడ్డు భార్గవి మూడో బహుమతి గంట మౌనిక స్పెషల్ ప్రైస్ నాలుగో బహుమతి అందుకున్నారు. న్యాయ నిర్ణయాలుగా మాచర్ల వెంకటేశ్వర్లు, వెంకట మాధవి మాచర్ల వెంకటేశ్వర్లు సుగుణ వ్యవహరించారు.

# చెయ్యేరులో సంక్రాంతి సంబరాలు అలరించిన ఎడ్లబండ్ల పోటీలు

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి విజేతలకు బహుమతుల ప్రధానం



నందలూరు, (జనం రిపోర్టర్ ):చెయ్యేరులో సంక్రాంతి సంబరాలు లో భాగంగా మండలంలోని చెయ్యేరు (బహుదనది) కనుమ పండుగ సందర్భంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు





అంబరాన్ని అంటాయి. నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలోని కుమ్మరపల్లి, ఇసుకపల్లి ప్రజల సహకారంతో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు గుండు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఇసుకలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలలో మొదటి బహుమతి నాయన పల్లి జనార్ధన కు దివాన్ కాట్, ద్వితీయ బహుమతి చింతకుంట సుధాకర్ రెడ్డి కి వాషింగ్ మిషన్, తృతీయ బహుమతి దేవిశెట్టి బాలయ్య మిక్సీ ని గెలుచుకున్నారు.డాన్స్ బేబీ డాన్స్ పోటీలలో మొదటి బహుమతి బిందు, రెండవ బహుమతిని ద్రాక్షాయని, మూడవ బహుమతి సృజన, నాలుగవ బహుమతి జస్వంత్, ఐదవ బహుమతి రమ్యశ్రీ లు గెలుచుకున్నారు.ఈ బహుమతులను ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. పండుగ చివరి రోజు



కావడంతో ఈ సంబరాలను చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడంతో చెయ్యేరు అంతా ఎటు చూసినా ప్రజలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు, అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నాయన పల్లి జయసింహ, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ గొబ్బిళ్ళ త్రినాథ్, ప్రధాన కార్యదర్శి సిద్దవరం గోపిరెడ్డి, వైయస్సార్సీ మండల మహిళ అధ్యక్షురాలు పల్లె మాధవి, వైఎస్ఆర్సిపి నాయకులు ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, ఆనాల మధు యాదవ్, మధు రాజు, ఉప సర్పంచ్ ఇబ్బు, స్వామి ఎలుమలై, మండలంలోని మహిళలు యువకులు, పిల్లలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మన తెలుగు సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం




గుంటూరు జిల్లా:(జనం రిపోర్టర్ ): తెనాలి, కార్తీక్ ఫౌండేషన్ (అమ్మ ఆశ్రమంలో) క్రీ"శే పూజారి శంకరయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఐశ్వర్య - శైలజా, రాము - అఖిల్ సహకారంతో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు




మాట్లాడుతు పూజారి శంకరయ్య ప్రధమ వర్ధంతి సందర్భంగా వారిని జ్ఞాపకం చేసుకుంటూ, వారి కుటుంబ సభ్యుల సహకారంతో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సహకారం అందించిన వారి కుటుంబ సభ్యులు ఐశ్వర్య - శైలజా, రాము - అఖిల్ కు ధన్యవాదములు తెలిపారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి శ్రీ వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్ ):కోనసీమ జిల్లా కొత్తపేట కి చెందిన శ్రీ రాము గారు వారి శ్రీమతి పద్మ గారు దంపతులు ఈ రోజు వారి పాప, చిన్నారి శ్రీ వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా హెూప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారి తరఫున దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వారికి భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్ హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది భోజనం అందుకున్న నిరుపేదలు పాప శ్రీ హర్షిని గారు చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీ రకి వారి పాలెంలో ముగ్గులపోటీలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఈరోజు సంక్రాంతి పండుగ సందర్భంగా అడవుల దీవి గ్రామంలో వీరంకి వారి పాలెం గ్రామం రామ మందిరం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిజాంపట్నం మండల కన్వీనర్ యార్లగడ్డ వెంకట రాంబాబు మరియు యార్లగడ్డ మదన్ మోహన్ గ్రామ పెద్దలు సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంకు అడవులదీవి గ్రామ ప్రజలు మరియు వీరంకి వారి పాలెం గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు యార్లగడ్డ మదన్ మోహన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..

# పెరికీడు అయ్యప్ప స్వామి దేవస్థానం లో మకరజ్యోతి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ

### అయ్యప్పస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పై ఉండాలని ఆకాంక్ష

గన్నవరం):హనుమాన్ జంక్షన్ సమీపం లోని పెరికీడు వంతెన వద్ద ఏలూరు కాలువ ప్రక్కన ప్రసిద్ధి చెందిన అయ్యప్ప స్వామి దేవస్థానం లో మంగళవారం రాత్రి అయ్యప్ప మకర జ్యోతి దర్శన కార్యక్రమం అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత , య్యప్ప స్వామి దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ నూలు నరసింహారావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాలు గా ఈ మకర జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ కు పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు. అర్చకులు శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 18 మంది భక్తులు 18 కలశాలను 18 మెట్లపై భక్తిశ్రద్ధలతో ఉంచారు. అనంతరం ఎమ్మెల్యే మెట్లపై ఉంచిన కార్పూరానికి జ్యోతిప్రజ్వలన చేశారు. భక్తులు చేసిన అయ్యప్ప నామ స్మరణతో పెరికీడు గ్రామం మారుమ్రోగింది.వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో పాటు పెరికీడు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ నూలు నరసింహారావు ,ధనలక్ష్మీ దంపతులు,డాక్టరు.దుట్టా రామచంద్రరావు ,డాక్టరు దాసరి వెంకట బాలవర్ధనరావు, చలమలశెట్టి రమేష్ బాబు లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ , లయన్స్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, గన్నవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోటగిరి వర ప్రసాద్ , జెడ్ పి టి సి మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్ , వేగిరెడ్డి పాపారావు, కొలసాని దుర్గారావు , బావిరెడ్డి మురళి , మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు , బాపులపాడు ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ , విశ్వకవి విద్యా సంస్థల చైర్మన్ కొమ్మినేని ముఖర్జీ , రైతు నాయకులు గరికిపాటి ఉమామహేశ్వరరావు, లాండ్ లార్డ్ నండూరి సత్య వేంకటేశ్వర శర్మ, హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ కొండేటి కనక దుర్గారావుతదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ప్రత్యేకంగా తయారు చేయించిన ప్రసాదాన్ని అందజేశారు. ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కెవివిఎన్ ,సత్యన్నారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్ తమ సిబ్బందితో పర్యవేక్షించారు.

# బిజెపి మండల అధ్యక్షులుగా. నూప రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక.

చర్ల :చర్ల మండల కేంద్రాల్లోని రాళ్ల గూడెం గ్రామానికి చెందిన నూప రమేష్ బిజెపి మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిజెపి పార్టీ కోసం రాత్రి పగలు తేడా లేకుండా పార్టీని బలోపేతం చేయడంలో అహర్నిశలు శ్రమించినందుకు తన శ్రమను గుర్తించిన బిజెపి రాష్ట్ర కమిటీ తన మీద నమ్మకంతో నూప రమేష్ ను బిజెపి చర్ల మండల అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ పెద్దలు నన్ను గుర్తించి నాకు బాధ్యతలు అప్పగించిన పార్టీ కి ధన్యవాదాలు తెలియజేశారు. దీనిలో భాగంగానే పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తానని కార్యవర్గాన్ని బలపరిచి ముందుకు తీసుకు వెళ్తానని నాకు పార్టీ బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు మరియు నాకు సహాయ సహకారాలు అందించిన నా కార్యకర్తలకు తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా ముగిసిన.....పీర్ల పండుగ ఉత్సవాలు.

గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని కొర్రపోలురు,ఆళ్లగడ్డ గ్రామాలలో పీర్ల పండుగ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా గ్రామాల్లోని గ్రామ పెద్దల సహకారంతో హిందూ ముస్లింలు అందరూ సోదర భావంతో కలిసి మెలసి మౌలాలి స్వామి పీర్ల ఉత్సవాలను సామరస్యంగా జరుపుకున్నారు.మౌలాలి స్వామి పీర్ల ఉత్సవాలలో గ్రామ ప్రజలు తమ కుటుంబాలను చల్లగా చూడాలని ప్రత్యేక తోఫాలు చదివించారు.గ్రామ ప్రజలు ఆనందంతో డప్పు వాయిద్యాలు మధ్య మౌలాలి స్వామి పీర్లను ఏటికి తరలించడంతో పీర్ల పండుగ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

# శ్రీ ఆచార్య ప్రీ ప్రైమరీ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు..

కృష్ణా జిల్లా బ్యూరో విజయ్ కుమార్ జనవరి 15 :- క్రిష్ణా జిల్లా కానూరు అశోక్ నగర్ లోని శ్రీ ఆచార్య ప్రీ ప్రైమరీ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. వివిధ వేషధారణలో పిల్లలను అలంకరించిన ఈ కార్యక్రమం లో స్కూల్ పిల్లలు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ పిల్లలకు భోగి మంటల విశిష్టత, భోగి పండ్లు మరియు సంక్రాంతి పండగ విశిష్టత గురించి తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతారని,

# పొట్టిపాడు టోల్గేట్ వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

గన్నవరం :ఉంగుటూరు మండలం పొట్టిపాడు టోల్గేట్ వద్ద ఏపీఎస్ఆర్టీసీ జంగారెడ్డిగూడెం డిపో బస్సును వెనుక నుండి ఢీకొన్న కారు.అతివేగంగా మద్యం మత్తులో దూసుకు వచ్చి టోల్గేట్ వద్ద ఆగి ఉన్న బస్సును వెనక నుండి బలంగా ఢీకొన్న కారు.విజయవాడ వైపు నుండి ఏలూరు వైపు వెళ్లే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది.కారు డ్రైవర్ కు స్వల్ప గాయాలుఅయ్యాయి.కారు నడుపుతున్న వ్యక్తి హనుమాన్ జంక్షన్ ఎలక్ట్రికల్ పవర్ సబ్ స్టేషన్ లోఉద్యోగి యం డి భాష గా గుర్తింపు.సంఘటన స్థలానికి చేరుకున్న ఆత్కూరు పోలీసులు, పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# నందిగామలో యువకుడు ఆత్మహత్య

నందిగామ, పట్టణ పరిధిలోని మయూరి థియేటర్ సెంటర్ లో ఓ యువకుడు మంగళవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతుడు పాములపాటి జస్వంత్ అని తెలిపారు. ఆత్మహత్యకుగలకారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 28 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

ఇల్లంతకుంట (ప్రతినిధి) ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1997-1998 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున జరుపుకోవడం జరిగింది.28 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరికి ఒకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈ రోజున వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో నాటి ఉపాధ్యాయులకు విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు.దాదాపు 28 ఏళ్ల తర్వాత అందరు కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

# కొండపావులూరు ఎన్.డి.ఆర్.ఎఫ్.కు.కేంద్రమంత్రి అమితాషా.

గన్నవరం(ంంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 19వ తేదీన గన్నవరం మండలం కొండపావులూరులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, 10వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ క్యాంపస్ ల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీఆర్ గంగాధరరావు, ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో కలసి ఏర్పాట్లు పరిశీలించారు.అమిత్ షా పర్యటన లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర కేంద్ర మంత్రులు కూడా పాల్గొనే అవకాశం ఉందని, ఏర్పాట్లు పక్కగా నిర్వహించాలన్నారు.ఆయా క్యాంపస్ ల ప్రారంభోత్సవాలతో పాటు ఆయా క్యాంపస్ ల నమూనా పరిశీలన, రెండు క్యాంపస్ లలో కేంద్ర మంత్రి ట్రీ ప్లాంటేషన్, క్యాంపస్ ల పరిశీలన, ఎన్డీఆర్ఎఫ్ ఎక్విప్మెంట్ పరిశీలన, పబ్లిక్ మీటింగ్ ఉంటాయని, ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వెన్యూ వద్ద ఇన్చార్జులను నియమించాలన్నారు.ఎన్ ఐ డి ఎం క్యాంపస్ ఇంచార్జ్ కల్నల్ పి ఎస్ రెడ్డి, ఎన్ డి ఆర్ ఎఫ్ క్యాంపస్ ఇంచార్జ్ కమాండెంట్ వివిఎన్ ప్రసన్నకుమార్, గుడివాడ ఉయ్యూరు ఆర్డీవోలు బాలసుబ్రమణ్యం, హేలా షారోన్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యస్.షర్మిష్ట, డ్వామా పిడి ఎన్ వి శివప్రసాద్ యాదవ్, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# 35వ డివిజన్లో తెప్పల పోటీలు, బహుమతుల ప్రధానం.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

నెల్లూరు. ప్రతినిధి. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజన్, లేక్ వ్యూ కాలనీ, స్వర్ణల చెరువు నందు స్థానిక టీడీపీ నాయకులు బర్నాబాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన తెప్పల పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా 8వ సారి తెప్పలు పోటీలను నిర్వహించడం అభినందనీయం, మత్స్యకారులకు పండుగ సందర్భంగా ఇలాంటి పోటీలను నిర్వహించడం, వారిలో క్రీడా స్ఫూర్తి నింపి బహుమతులు అందించడం అభినందనీయమన్నారు.సహజంగా రాజకీయ నాయకులు ప్రజలకు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను అందిస్తారని,వాటితోపాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలను నిర్వహించడం ఈ నాటి కాలంలో అంతరించిపోతున్న మన సంస్కృతిని కాపాడుకునేవిధంగా ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. నెల్లూరు జిల్లాలో ఎక్కడలేనివిధంగా స్వర్ణాల చెరువులో తెప్పల పోటీలను నిర్వహించుకోవడం ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా కన్నులవిందుగా జరిగిన ఈ పోటీలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి పట్ల వైద్యుల దురుసు ప్రవర్తన

(తొర్రూరు ప్రతినిధి) :మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ పరిధి,దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగి పట్ల వైద్య సిబ్బంది దురుసుగా ప్రవర్తించారు.వివరాలలోకి వెళితే దంతాలపల్లి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యాన్ని అందించే ప్రభుత్వ వైద్యులు వింత సమాధానం చెప్పారు.మ దగ్గర సిరంజి లు లేవని బయట కొనుగోలు చేసి తెచ్చుకోవాలని అలా తెచ్చుకుంటేనే వైద్యం ఇస్తామని రోగి కి ఆర్డరూ జారీ చేశారు. ప్రభుత్వం 24 గంటల వైద్య సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లు లేకపోవడం గమనర్హం ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు ఇచ్చిన ఆర్డర్లను విన్న రోగి దిక్కుతో పరిస్థితులలో హాస్పటల్ అవరణంలోనే కుప్పకూలి పోయాడు.ప్రభుత్వం నిరుపేదలకు ప్రతిరోజు 24 గంటలు ఉచిత వైద్యం ఇస్తామన్న ప్రభుత్వం కొసమెరుపులాగానే వైద్యం ఉంది.ఇలాంటి దుస్థితిని మరెప్పుడు రాలేదని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వైద్యుల పైన చర్య తీసుకుని నిరుపేదలకు సరైన వైద్యం అందించాలని కోరుతున్నారు

# కుంభమేళా భారతీయ సంస్కృతికి ప్రతీక, కాంగ్రెస్ నేత వ్యాఖ్యలు బాధాకరం. బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్

నెల్లూరు. ప్రతినిధి.బిజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "కుంభమేళా వంటి పవిత్రమైన హిందూ ధార్మిక వేడుకలపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని" ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలకా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "కుంభమేళా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇది పాప క్షయానికి మాత్రమే కాదు, ఆధ్యాత్మికతను పెంపొందించే మహాసంగమం. ప్రజల విశ్వాసాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజాన్ని కించపరచడమే కాకుండా, వారి మనోభావాలను దెబ్బతీయడమే" అని అన్నారు.కుంభమేళా భారతదేశంలో అత్యంత ప్రాచీనమైన, ప్రతిష్టాత్మకమైన పండుగ. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ప్రయాగ్ రాజ్, హరిద్వార్, ఉజ్జయిని, మరియు నాసిక్‌లలో నిర్వహించబడుతుంది. భక్తులు పవిత్ర నదుల్లో స్నానం చేయడం ద్వారా పాప విముక్తి మరియు మోక్షాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ పండుగ యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం పొందింది. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన సమావేశంగా ప్రసిద్ధి చెందిన కుంభమేళాకు కోట్లలాది భక్తులు హాజరవుతారు.మతపరమైన అంశాలను రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందనీ,భారతీయ జనతా పార్టీ ప్రజల ఆధ్యాత్మిక భావాలను గౌరవిస్తూ, వారి విశ్వాసాల పరిరక్షణకు కట్టుబడి ఉంటుంది" అని స్పష్టం చేశారు.

# పార్వేట ఉత్సవాలతో ముగిసిన.... సంక్రాంతి వేడుకలు.

గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండల పరిధిలోని గ్రామాలలో సంక్రాంతి సంబరాలు కనుమ పండుగ పారువేట ఉత్సవాలతో ఘనంగా ముగిశాయి.ఈసందర్భంగా గత మూడు రోజుల నుండి భోగి, సంక్రాంతి,కనుమ పండుగలను పిల్లాపాపలతో,నూతన వధూవరులతో,బంధుమిత్రులతో గృహాలన్నీ కళకళలాడుతూ ఆనందంగా జరుపుకున్నారు.రైతు సోదరులు తాము వేసిన పంటలను గృహాలకు తరలించి నూతన ధాన్యాలతో పిండి వంటలు తయారు చేసుకుని నూతన వస్త్రాలు ధరించి ఆనందంగా గడుపుతూ కనుమ పండుగ సందర్భంగా వృషభ రాజులను అందంగా ముస్తాబు చేయించి గ్రామాలలో తిప్పుతూ ఆనందంగా గడిపారు.చివరిరోజైనా కనుమ పండుగ సందర్భంగా స్వామివారి ఉత్సవ మూర్తులను పురవీధుల్లో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకురావడంతో గ్రామాలలోని ప్రజలు ఉత్సవ మూర్తులకు భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్న అనంతరం ఉత్సవ మూర్తుల పారువేట కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించడంతో గడివేముల మండలంలో సంక్రాంతి పండుగ సంబరాలు ముగిశాయి.

## ఇండోనేషియాలో పిల్లలకు సోషల్ మీడియా నిషేధం!



ఇండోనేషియా: సోషల్ మీడియా వినియోగదారులకు కనీస వయస్సును నిర్ణయించడానికి ఒక నిబంధనను జారీ చేయాలని యోచిస్తోందని ఇండోనేషియా పేర్కొంది. ఈ చర్య పిల్లలను రక్షించే లక్ష్యంతో చేస్తున్నట్లు ఆ దేశ కమ్యూనికేషన్ మంత్రి అన్నారు. 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను యాక్సెస్ చేయకుండా నిషేధించాలని ఆస్ట్రేలియా తీసుకున్న నిర్ణయం తర్వాత ఈ ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ యజమాని మెటా నుండి టిక్‌టాక్ వరకు టెక్ దిగ్గజాలు పిల్లలు తమ ప్లాట్‌ఫామ్‌లను యాక్సెస్ చేయకుండా నిరోధించడంలో విఫలమైతే వారికి జరిమానాలు విధించబడతాయి. ఇండోనేషియాలో కనీస వయస్సు ఎంత ఉంటుందో మంత్రి ముత్య హాఫీద్ చెప్పలేదు. డిజిటల్ స్పేస్‌లో పిల్లలను ఎలా రక్షించాలో తాము చర్చించామని ఆమె అధ్యక్ష కార్యాలయం యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేసిన వీడియోలో చెప్పారు. ఇండోనేషియా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల సంఘం 8,700 మందిపై నిర్వహించిన సర్వే ప్రకారం, దాదాపు 280 మిలియన్ల జనాభా కలిగిన ఇండోనేషియాలో ఇంటర్నెట్ వ్యాప్తి గత సంవత్సరం 79.5%కి చేరుకుంది. 12 ఏళ్ల లోపు పిల్లలలో 48% మందికి ఇంటర్నెట్ యాక్సెస్ ఉందని, ఆ వయసులోని కొంతమంది ప్రతివాదులు,ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్ మరియు టిక్‌టాక్‌లను ఉపయోగిస్తున్నారని సర్వేలో తేలింది.

## చైనాలో శ్రీలంక అధ్యక్షుడు పర్యటన





చైనా: శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే చైనాలో నాలుగు రోజులు పర్యటన చేయనున్నారు. మంగళవారం చైనాకు చేరుకున్న దిస్సనాయకే బుధవారం చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో చర్చలు జరపనున్నారు. ఆ తర్వాత ఇరు పక్షాలు ఒప్పందాలపై సంతకం చేస్తాయని అధికారులు తెలిపారు. చైనాకు చేరుకున్న దిస్సనాయకేకు ఆ దేశ సైన్యం స్వాగతం పలికింది. కొలంబోలోని దిస్సనాయకే కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, చైనా ఉప విదేశాంగ మంత్రి చెన్ జియాడోంగ్ దిస్సనాయకేను అధికారికంగా స్వాగతం పలికారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దిస్సనాయకే రెండవ విదేశీ పర్యటన ఇది. ద్వైపాక్షిక సంబంధాలను చర్చించడానికి దిస్సనాయకే బుధవారం జి జిన్‌పింగ్ ని కలుస్తారని, ఆ తర్వాత ఇరు పక్షాలు సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఒప్పందాలపై సంతకం చేస్తాయని శ్రీలంక అధికారులు తెలిపారు. ప్రధాన మంత్రి లి కియాంగ్, చైనా జాతీయ పీపుల్స్ కాంగ్రెస్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ జావో లెజీని కూడా దిస్సనాయకే కలవనున్నారు. ఈ పర్యటనలో దిస్సనాయకే అనేక కీలక కార్యక్రమాలలో పాల్గొననున్నారు. సాంకేతిక, వ్యవసాయ అభివృద్ధిపై దృష్టి సారించిన క్షేత్ర పర్యటనలు, అలాగే పేదరిక నిర్మూలనకు ఉద్దేశించిన చొరవలను చేపట్టనున్నారు. ఈ పర్యటనలో ఉన్నత స్థాయి వ్యాపార సమావేశాలు, చర్చలు కూడా ఉన్నాయని కొలంబోలోని అధ్యక్ష కార్యాలయం తెలిపింది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పర్యటన రెండు దేశాల మధ్య దీర్ఘకాలసంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల పేర్కొంది.

## హమాస్-ఇజ్రాయిల్ చర్చల్లో పురోగతి!



గాజా సిటీ: కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి సాధించాయని, రేపోమాపో ముసాయిదా ఒప్పంద ప్రతులను ఇరు పక్షాలు మార్పిడి చేసుకోనున్నాయని పేరు తెలపడానికి ఇష్టపడని ఓ అధికారి తెలిపినట్లు అసోసియేటెడ్ ప్రెస్ వార్తా సంస్థ పేర్కొంది. బందీల విడుదల, కాల్పుల విరమణకు సంబంధించి మధ్యవర్తిత్వం వహించిన అరబ్, అమెరికా ప్రతినిధులను ఉటంకిస్తూ అధికారులు ఈ విషయం తెలిపారు. అయితే దీనిపై ఇరు పక్షాలు ఒక ఒప్పందానికి రావడానికి ఇంకా కొన్ని అవరోధాలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తే ఒప్పందానికి మార్గం సుగమం అవుతుందని హమాస్ ప్రతినిధి ఒకరు తెలిపారు. గతంలో కూడా అమెరికా అధికారులు ఒప్పందం దాదాపు ఖరారైపోయిందన్నట్టుగా ఇలాగే ప్రకటనలిచ్చారు. కానీ, అవేవీ వాస్తవ రూపం దాల్చలేదు. ఇది కూడా అటువంటి ప్రచారమేనా అన్న అనుమానం కలుగుతోంది. అందునా, మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా పదవి నుంచి నిష్క్రమించనున్న బైడెన్ ప్రభుత్వం జరిపే చర్చలకు ఏపాటి విలువ ఉంటుందన్నది ప్రశ్న. పదిహేను మాసాలుగా సాగుతున్న ఇజ్రాయిల్ దురాక్రమణ పూరిత దాడులకు స్వస్తి చెబితేనే బందీల విడుదల గురించి ఆలోచిస్తామని హమాస్ ఎప్పటి నుంచో చెబుతోంది. బందీలను బేషరతుగా విడుదలజేయాలని, ఆ తర్వాతే కాల్పుల విరమణ గురించి పరిశీలిస్తామని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అనడంతో చర్చల ప్రక్రియ ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా తయారైంది. పశ్చిమాసియాను అస్థిరపరిచేందుకు అమెరికా అండతో ఇజ్రాయిల్ ఇష్టానుసారంగా చెలరేగిపోతోంది. గాజాలో మొదలై యెమెన్, లెబనాన్, సిరియా కు దాడులను విస్తరింపజేసేందుకు ఇజ్రాయిల్ యత్నిస్తోంది. తాజా చర్చల విషయానికి వస్తే మధ్యవర్తిత్వం వహిస్తున్న గల్ఫ్ దేశం ఖతార్ ఇజ్రాయిల్‌తో ఏదో ఒక రకమైన ఒప్పందానికి రావాలని హమాస్‌పై ఒత్తిడి పెంచుతున్నట్లు వార్తలొస్తున్నాయి. మరో వైపు ట్రంప్ దూత స్టీవ్ విట్‌కాఫ్ ఇటీవల ఈ చర్చల్లో పాల్గొని హమాస్‌తో ఒప్పందానికి రావాలని ఇజ్రాయిల్‌ను కోరినట్లు పాశ్చాత్య మీడియా తెలిపింది.ు

## ఇన్ఫోసిస్ నారాయణమూర్తి నిజంగా అలా అన్నారా



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి ఆ మధ్య పని గంటల మీద చేసిన వ్యాఖ్యలు.. ఎంత దుమారం రేపాయో తెలియంది కాదు. దానికి ఇప్పుడు కొనసాగింపుగా.. ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై చర్చ నడుస్తోంది. అయితే.. తాజాగా ఇన్ఫోసిస్ మూర్తి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఇంతకు ముందు వారంలో 70 పనిగంటల ఉండాల్సిందేనని బహిరంగంగా స్టేట్‌మెంట్ ఇచ్చిన ఇన్ఫోసిస్ మూర్తి.. ఇప్పుడు యువతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మన దగ్గర అమ్మాయిలు, అబ్బాయిల మధ్య మాటలు ఎంత పరిమితంగా ఉంటే దేశానికి అంత మంచిదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. అమ్మాయిలు, అబ్బాయిల మధ్య మాటలు ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది. అప్పుడే జీవితంలో విజయం బాట పడతారు అంటూ ఆయన మాట్లాడారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా కథనం ప్రచురించింది. దీంతో ఆ వార్త ఆధారంగా నారాయణమూర్తి పై సోషల్ మీడియాలో మళ్లీ చర్చ మొదలైంది. ఆయనకేమైందంటూ.. పలువురు విమర్శించడం, ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. ఈ చర్చ ఇలా నడుస్తుండగానే.. అసలు విషయం తెలిసింది. పీటీఐ ఫ్యాక్ట్ చెక్ లో నెట్టింట్ హల్‌చల్ చేస్తున్న ఆ వార్త తాలుకా స్క్రీన్ షాట్ ఫేక్‌గా నిర్ధారణ అయ్యింది. అది డిజిటల్‌గా ఎడిట్ చేసిందని తేలింది. ఈ విషయాన్ని సదరు మీడియా సంస్థ కూడా తన సోషల్ మీడియా ద్వారా ధృవీకరించింది.

# సెల్‌ఫోన్‌లో బందీ అవుతున్న బాల్యం



అనంతపురంలో నాలుగు సంవత్సరాల పిల్లవాడు సరిగా మాట్లాడలేకపోవడం, వింతగా ప్రవర్తిస్తుండడంతో తల్లిదండ్రులు ఆ పిల్లాడిని డాక్టరు దగ్గరకు తీసుకెళ్లారు. మీ వాడు ఎన్ని గంటలు సెల్ ఫోన్ చూస్తాడని డాక్టర్ అడగడంతో వారు బిక్కమొహం వేశారు. ఆ చిన్నారి సగటున రోజుకు కనీసం మూడున్నర గంటలు సెల్ చూస్తున్నాడని డాక్టర్ నిర్ధారించుకున్నాడు. ఎందుకు చూస్తున్నాడు? ఆ తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగులు. తమ పనికి అడ్డు రాకుండా, గోల చేయకుండా వుండాలంటే సెల్ ఇవ్వడంతో ప్రారంభించి, చివరకు సెల్ లేకుంటే వుండలేని స్థితికి చేర్చారు. దీనివల్ల మాటలు, పరిసరాల పరిశీలన, తిండి, విశ్రాంతి అన్నింటికీ దూరమయ్యాడు. ఇది ఆ ఒక్క పిల్లాడి సమస్య కాదు. దేశంలో కోట్లమంది పిల్లల సమస్య. తల్లిదండ్రులను తీవ్రంగా ఆందోళన పరుస్తున్న ఆధునిక సమస్య.

### బాల్యాన్ని చిదిమేస్తున్న 'సెల్'

చిన్నపిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై 'లోకల్ సర్కిల్' అనే సంస్థ గత సంవత్సరం దేశవ్యాప్తంగా 296 జిల్లాల్లోని పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న 46 వేల మంది తల్లిదండ్రులను సర్వే చేసింది. తమ పిల్లలు ఫోన్‌లో గేమ్స్ ఆడటం, ఓటిటి సినిమాలు చూడటం లాంటి వాటితో ఎక్కువ సమయం గడుపుతున్నారని తెలిపింది. దేశంలో 47 శాతం తల్లిదండ్రులు తమ బిడ్డలకు స్మార్ట్‌ఫోన్ వ్యసనం ఉందని, పాఠశాలకు వస్తున్న పిల్లల్లో 67 శాతం మంది పిల్లలు పరధ్యాన్యంగా వుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఆరు నెలల నుండి నాలుగు సంవత్సరాల లోపు వయసు చిన్నారుల్లో 73.34 శాతం మంది సెల్‌ఫోన్ చూస్తున్నారు. ఇందులో 19 శాతం మంది పిల్లలు మూడున్నర గంటల కంటే ఎక్కువ సమయం సెల్‌ఫోన్‌తో గడుపుతున్నారట! సెల్ ఫోన్ వాడకం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల్లో 89 శాతం మంది తమ పిల్లలకు సెల్ అలవాటు చేసింది తామేనని బాధపడుతున్నారు. అమెరికాలోని 'శాండియాగో స్టేట్ యూనివర్శిటీ' సైకాలజీ ప్రొఫెసర్ జీన్‌త్వెంగె 8 నుండి 13 సంవత్సరాల లోపు పిల్లల్లో సెల్‌ఫోన్ వాడకంపై చేసిన అధ్యయన నివేదిక విస్తుపోయే నిజాలను బయటపెట్టింది. మొబైల్ వాడుతున్న యుక్తవయసు పిల్లలు ఒంటరితనంతో బాధపడుతున్నారని, తమను తాము గాయపరచుకోవడం, దూకుడుగా, అసహనంగా, వికృతంగా ప్రవర్తించడం, ఆత్మహత్యలు చేసుకోవడం 2020-23 మధ్య పెద్ద సంఖ్యలో పెరిగిందని ప్రకటించింది. 'అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రిసెర్చ్' అధ్యయనం ప్రకారం మన దేశంలోని కాలేజీ విద్యార్థుల్లో రోజుకు 2,617 సార్లు తమ సెల్‌ఫోన్లను క్లిక్ చేస్తున్నారని తెలిపింది. ఒకసారి సెల్‌ఫోన్, ఇంటర్నెట్ వాడడం మొదలెట్టిన వారిలో 85 శాతం మంది వాటి వాడకాన్ని మానేయడం కష్టమని తెలిపారు. 33 శాతం మంది యువత భౌతికంగా స్నేహితులను కలవడం కంటే సెల్ ద్వారా మాట్లాడు కుంటున్నారు. సెల్ వాడుతున్న వారిలో 67 శాతం మంది ఆలస్యంగా నిద్ర పోవడం లేదా నిద్ర లేమితో బాధపడుతున్నారు. దేశంలో 19 సంవత్సరాల లోపు వారిలో అశ్లీల వీడియోలు చూసే వారి సంఖ్య వేగంగా పెరిగిపోతున్నది. దీనివల్ల బాలనేరాలు పెరుగుతున్నాయి.

### దివాళాలో బిఎస్ఎన్ఎల్-లాభాల్లో ప్రైవేట్ కంపెనీలు

దేశంలో దశాబ్దన్నర కాలంలో పెద్ద సంఖ్యలో విజృంభించిన అతి పెద్ద వ్యాపారం మొబైల్ సర్వీసే. 2015లో భారతదేశ జిడిపిలో టెలికాం రంగం వాటా 6.5 శాతం వుండగా, 2023 నాటికి 14.5 లక్షల కోట్ల వ్యాపారంగా మారింది. ఇందులో ప్రభుత్వ బి.ఎస్.ఎన్.ఎల్ నష్టాల్లో కూరుకుపోతుంటే ప్రైవేట్ కంపెనీలు కోట్లకు పడగలెత్తాయి. రిలయన్స్ జియో కంపెనీ 2018-19లో రూ.48,660 కోట్ల వ్యాపారం చేస్తే 2019-20లో రూ.68,462 కోట్లకు, ఇదే కాలంలో ఎయిర్‌టెల్ రూ.80,780 కోట్ల నుండి రూ.87,539 కోట్లకు, 'వి' కంపెనీ 37,823 కోట్ల నుండి 45,996 కోట్లకు వ్యాపారాన్ని విస్తరించుకున్నాయి. రిలయన్స్ జియో 40 శాతం, 'వి' 21 శాతంగా పెరిగితే, అనేక కష్టాలను, ఆటంకాలను ఎదుర్కొని టెలి కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసిన బి.ఎస్.ఎన్.ఎల్ మాత్రం రూ.19,308 కోట్ల నుండి రూ.18,906 కోట్లకు దిగజారింది. నష్టాలు వస్తున్నాయనే సాకుతో 2019లో బి.ఎస్.ఎన్.ఎల్, మహానగర్ టెలికాం నిగమ్ లిమిటెడ్‌కు చెందిన 93 వేల మంది ఉద్యోగులను 'స్వచ్ఛంద' పదవీ విరమణ పేరుతో ఇంటికి పంపారు. ఇది చాలదని ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 19 వేల మంది ఉద్యోగులను బలవంతాన బయటకు పంపాలని కేంద్రం నిర్ణయించింది. అంపశయ్యపై వున్న భీష్ముని లాగా బి.ఎస్.ఎన్.ఎల్ పరిస్థితి వుంటే అమృతం తాగిన సురుల వలే ప్రైవేట్ కంపెనీలు వెలుగుతున్నాయి.




### సెల్‌ఫోన్లను నియంత్రిస్తున్న దేశాలు

సెల్‌ఫోన్ వినియోగం చిన్నారుల జీవితాలను నాశనం చేస్తోంది. పొరపాటున పెద్దలు 'చందమామ రావే' అంటే సెల్ ఇవ్వవే అని పిల్లలు అంటున్నారు. అమ్మమ్మ, నానమ్మ కథలు వినేవారిని వెతుక్కోవలసి వస్తున్నది. ముక్కుపచ్చలారని పిల్లలు సెల్ ఇవ్వకపోతే తిండి తినే పరిస్థితి లేని దౌర్భాగ్యం అలుముకుంది. సెల్ చేతిలో వుంటే ఏం తింటున్నారో, ఎంత తింటున్నారో కూడా తెలుసుకోలేని నిస్సహాయ స్థితిలో బాల్యం బందీ అయిపోయింది. అభం, శుభం తెలియని వయసులో ప్రేమలు, వ్యసనాలు పెరిగిపోవడానికి సెల్‌లు కారణమం అవుతున్నాయి. చిన్న వయసులో కంటి చూపు, వెన్నెముక, మెడనొప్పులు పెరిగిపోతున్నాయి. భావితరాలకు వస్తున్న సెల్ ప్రమాదాన్ని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించాయి. నివారణా చర్యలు తీసుకుంటున్నాయి. మన దేశంలోకి సెల్ ఫోన్ రావడానికి కారణమైన ఆస్ట్రేలియా 2020 నుండి అన్ని పాఠశాలల్లో సెల్ ఫోన్‌ను నిషేధించింది. 18 సంవత్సరాల లోపు వున్న పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరని ఇటీవల ఆ దేశ పార్లమెంట్ చట్టం చేసింది. జులై 2024 నుండి ప్రాథమిక, సెకండరీ విద్యార్థులు సెల్ వాడడాన్ని బెల్జియం నిషేధించింది. కెనడా 2024 నుండి పాఠశాలలతో పాటు, జూనియర్ కాలేజీలలో సెల్‌ఫోన్ల అనుమతి రద్దు చేసింది. చైనా 2021 నుండి పిల్లలు సెల్ వాడాలంటే తల్లిదండ్రులు సమ్మతి పత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించాల్సిందేనని చట్టం చేసింది. ఫిన్లాండ్, ఫ్రాన్స్, గ్రీస్, బ్రిటన్, అమెరికా, ఇటలీ, డెన్మార్క్ ఇలా 19 దేశాలు చిన్న పిల్లలు సెల్‌ఫోన్ వాడకాన్ని నిషేధించాయి. కానీ స్వయం ప్రకటిత మన విశ్వగురువుకు మాత్రం సెల్ ప్రమాదం నుండి పిల్లల జీవితాలను కాపాడడానికి తీరిక లేదు. పైగా ఆ సెల్ నెట్‌వర్కులనే మతోన్మాద భావజాల వ్యాప్తికి, మూఢనమ్మకాల విస్తృతికి, ప్రత్యర్థుల వ్యక్తిత్వాన్ని దెబ్బ తీయడానికి వినియోగిస్తున్నారు. పిల్లల ఆరోగ్యం, విజ్ఞాన వికాసం, బంగారు భవిష్యత్తును కాపాడుకునేందుకు అనేకమంది తెలుగు నేలపై బాలోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ 'మీదే మీదే సమస్తం' అంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తుస్తున్నారు. సెల్‌ఫోన్ల నుండి పిల్లలను విముక్తి కల్గించాల్సిందిగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూనే, ఇలాంటి బాలోత్సవాలను ప్రోత్సహించడం మనందరి కర్తవ్యం.

# పెరుగుతున్న అంతరాలు!



ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోయిఫిషెంట్' ప్రకారం అసమానతల సూచీ 1953-55 మధ్య 0.371గా ఉంటే 2022-23లో 0.410గా ఉంది. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అని మొదలుబెట్టి, ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ దేశం కోవిడ్ సంక్షోభం అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్నారు. అందుకు ఇంగ్లీషు అక్షరం వి తరహా అభివృద్ధి అంటే గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ వంటి వామపక్ష ఆర్థికవేత్తలు బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ఇంగ్లీషు అక్షరం వి నమూనా కాకుండా కె తరహాలో పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ (కె లో పైభాగం) అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని (కె లో కింది భాగం) వివరించారు. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. వరల్డ్ ఇనీక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953-55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022-23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 25.5 (1961-65) నుండి 15.8 (2020-21) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు అదేవిధంగా స్కాండినేవియా దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి.

# యుద్ధ అనాథల జీవితాల్లో 'కాంతిరేఖ'



ప్రతి యుద్ధానికి అనాథలు ఉంటారు. ప్రతి సంఘర్షణ దాని మచ్చలను అమాయకులపై వదిలేస్తుంది. ఈ మాట ప్రపంచంలో గతంలో జరిగినా, వర్తమానంలో జరుగుతున్నా, భవిష్యత్‌లో జరగబోయే యుద్ధాలు మిగిల్చే కన్నీటి గాథల గురించే. యుద్ధాలు మిగిల్చే విషాదంలో అత్యంత భయానకమైన జీవితాలు అనాథలదే. అహంకారపూరితమైన ఆధిపత్య కోసం, సంఘర్షణల కారణంగా జరుగుతున్న యుద్ధ భూమిలోని పోరు కోట్లమంది అనాథలను మిగిల్చిపోతుంది. ఈ కన్నీటి ఆవేదనకు ముగింపు ఎక్కడో తెలియక బిక్కుబిక్కుమంటున్న అనాథ పిల్లలు కారుస్తున్న కోట్ల క్యూసెక్కుల కన్నీరుకు కారకులెవ్వరో అన్ని దేశాలకు తెలిసినా వారికి అడ్డుకట్ట వేసి శాంతి మార్గం వైపు నడిపించేందుకు ఆయా దేశాలు ఇప్పటికీ సమాయత్తం కాకపోవడం ప్రపంచ మానవ సమాజంలో ఓ విషాద పరిణామం. గత రెండు మూడు సంవత్సరాల నుండి పలు దేశాలు, వర్గాల మధ్య జరుగుతున్న యుద్ధాలు సంఘర్షణలో లక్షలాది మంది పిల్లలు అనాథలుగా మారుతున్నారు. గాజా -ఇజ్రాయెల్, రష్యా-ఉక్రెయిన్, ఆర్మేనియా - అజర్ బైజాన్, అఫ్ఘానిస్తాన్, ఇథియోపియాలోని టిగ్రే ప్రాంతాల్లోని వర్గాల మధ్య యుద్ధాలు, ఘర్షణల కారణంగా యుద్ధ అనాథల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. యూనిసెఫ్ లెక్కల ప్రకారం యుద్ధాలు మిగిల్చిన విషాదం కారణంగా 140 మిలియన్లకు పైగా అనాథలుండగా, అత్యధికంగా ఆసియా ఖండంలోనే 61 మిలియన్ల మంది అనాథలు ఉన్నారు. 18 శతాబ్దం నుండి 20వ శతాబ్దం ప్రారంభంలో జరిగిన యుద్ధాల్లో బాధితుల సంఖ్య 2001 వరకు క్రమంగా పెరిగింది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ సమయాల్లో అధికారిక అంచనాల ప్రకారం పోలాండ్‌లో 30 లక్షల మంది, యుగోస్లేవియాలో 2 లక్షల మంది పిల్లలు అనాథలు అయినట్లు లెక్కలు తేలాయి. ప్రపంచ యుద్ధాలలో 1990 నాటికి అనాథ బాధితుల సంఖ్య 146 మిలియన్లులుండగా, 1995 నాటికి 151 మిలియన్లు, 2000 నాటికి 155 మిలియన్లకు బాధితులు చేరుకోవడం విషాదకరమైన పరిణామం. సేవ్ ది చిల్డ్రన్ లెక్కల ప్రకారం ప్రపంచంలో ఆరు మంది పిల్లల్లో ఒక్కరు యుద్ధాలు, వర్గాల సంఘర్షణ జోన్‌లో నివసిస్తున్నారు. ప్రపంచంలో పది దేశాలు అఫ్ఘానిస్తాన్, కాంగో, సిరియా, యెమెన్, సోమాలియా, మాలి, నైజీరియా, కామెరూన్, సూడాన్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశాల్లో నివసిస్తున్న పిల్లలు ఈ ఘర్షణల కారణంగా అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్నారని అంతర్జాతీయ బాలల హక్కుల సంస్థ గతంలో ప్రకటించింది. సూడాన్‌లో ప్రతి వంద మంది చిన్నారుల్లో 10 మంది అనాథాశ్రమాల్లో మగ్గిపోతున్నారు. ఇటీవల రష్యా సుమారు 14 వేల ఉక్రెయిన్ కుటుంబాల పిల్లలను విడదీసి తమ యుద్ధ క్యాంపులకు తరలించుకుపోయినట్లు తెలుస్తుంది. ప్రపంచంలో ప్రతి దేశంలో ఏదో రూపంలో జరిగిన యుద్ధాలు, ఘర్షణల ఫలితంగా తల్లిదండ్రులును కోల్పోయిన పిల్లలు అనాథలుగా, జీవచ్ఛావాలుగా బతుకీడుస్తున్నారు. ప్రపంచంలోని యుద్ధ అనాథల సంక్షేమానికి ఎస్ఓఎస్ ఎన్ఫాంట్స్ ఎన్ డెట్రాసెస్' అనే ఫ్రెంచ్ సంస్థ నడుం బిగించింది. ప్రతి సంవత్సరం యుద్ధ అనాథల దినోత్సవాన్ని (వరల్డ్ డే ఆఫ్ వార్ ఆర్ఫాన్స్) నిర్వహిస్తుంది. యుద్ధాల సమయంలో అనాథలైన పిల్లల గురించి అవగాహన కల్పించడం, పిల్లల మానవ హక్కులను పరిరక్షించేలా కార్యక్రమాలు రూపొందించడంతో పాటు బలహీన వ్యక్తులకు మద్దతు, రక్షణ అవసరాన్ని చాటిచెప్పేలా చేయడం, వారి అవసరాలను తీర్చి ఉత్తములుగా ఎలా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ సంస్థ పనిచేస్తుంది. మిగిలిన పిల్లలలాగే యుద్ధంలో అనాథలైన పిల్లలు కూడా తమ హక్కుల కోసం, స్వేచ్ఛగా జీవించాల్సిన భరోసాని, తమ హృదయాల్లో పడిన గాయాలు తొలగేలా సమాజ జీవనంలో వారిని ఉన్నతంగా ఎదిగేలా చేయాల్సిన బాధ్యత ప్రపంచంలోని అన్ని దేశాలకు ఉంది. సమష్టిగా ప్రపంచ దేశాలు చేతులు కలిపి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. యుద్ధ అనాథలు అనారోగ్యం బారినపడటంతో పాటు లైంగిక దోపిడీకి, మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారు. భిక్షాటన ముఠాలు వారిని ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారు. కొన్ని దేశాలు ఈ బాలలను బాల సైనికులుగా మార్చి యుద్ధ భూమి లో బలి పశువులను చేస్తున్నారు. ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం అంటే జ్ఞాపకార్థం కోసమో, స్మరించుకొనే రోజే కాదు. ఇది అనాథల కోసం అండగా నిలిచే చర్యలకు, సహాయాలకు నడుం కట్టించే పిలుపు. యుద్ధంలో తమ తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లవాడి ఆక్రందనను, హృదయ గాయాలను మాన్పించే సమష్టి సమాజం కోసం పయనించాల్సిన సందర్భాన్ని ఎలుగెత్తి చాటే ఓ ఓదార్పు. సంఘర్షణకు గురైన అమాయక బాధితులకు ఓ వెలుగునిచ్చే ప్రయాణం కోసం అడుగులు వేయాల్సిన మానవీయ కోణం. కోట్ల మంది యుద్ధ అనాథ బాలల ఉజ్వల భవిష్యత్ కోసం అవగాహన పెంచడానికి ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం వారి జీవితాల్లో ప్రేమను పంచే ఓ కాంతిరేఖ. 'ప్రపంచంలో చాలా మంది చిన్నరొట్టె ముక్క కోసం చనిపోతున్నారు, కానీ చిన్నప్రేమ కోసం ఇంకా చాలా మంది చనిపోతున్నారు' అన్న మదర్ థెరిస్సా వాక్కులు ఒక్కసారి గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com